Phone: 4151
వివాహాది శుభకార్యములకును పట్టుచీరలకు
మెహర్ క్లాత్ షాప్

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. No. H: 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 53, సంచిక 184

విజయవాడ, బుధవారం 5-10-1966 THE ANDHRA PATRIKA MORNING *** 6 పుటలు : 10 పైసలు

కవిరాజ్ ఎన్. ఎస్. సేన్ & కంపెనీ
ప్రైవేట్ లిమిటెడ్
18/1 & 19, లోయర్ చిత్పూర్ రోడ్,
కలకత్తా-1

తాష్కెంట్ ప్రకటన అమలుద్వారానే భారత్-పాక్ సమస్యల పరిష్కారం

స్వరణ్ సింగ్ హెచ్చరిక: ప్రపంచంలో ఉద్రిక్తతకు చైనా కారణమని విమర్శ

న్యూయార్క్, అక్టోబరు 4:

కాశ్మీర్ సమస్యపై చర్చలు, సంప్రతింపులు జరగాలని ఇట్టు బడుతూ, అన్నిటికంటే ముందుగా ఆ సమస్యనే పరిష్కరించాలన్న మరొక విధించకుండా, తాష్కెంట్ ప్రకటనలోని నిర్దేశిత సూత్రాలను యథాతథంగా అమలు సరచడం ఒక్కటే, భారత, పాకిస్తాన్‌ల సంబంధాలు మెరుగుపడేందుకు మార్గమని భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నిన్న ఇక్కడ పత్రికాగోష్ఠిలో వ్యాఖ్యానించారు.

ఐక్య రాజ్యసమితి విశేషాధికారుల సంఘం సమావేశంలో, విశేషాధికార ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

కాశ్మీరు సమస్యపై సంప్రతింపులు జరిపి, పరిష్కరించడంతో పరిష్కారం రెండు దేశాల సంబంధాలు మెరుగు పడుతుందని చెప్పడమంటే, తాష్కెంట్ ప్రకటనకు అగౌరవ పరచడమే కాగలదని ఆయన అన్నారు.

ఉభయ పక్షాల వారు తాష్కెంట్ సమావేశంలో కాశ్మీర్ సమస్యపై వివేదిస్తున్నట్లు తమ తమ అభిప్రాయాలు వెల్లడించారని, ఇదిలా ఉండగా అనేక ఇతర విషయాలపై ఐక్యరాజ్యసమితిలోని రెండు మండి తొమ్మిదవ అధికరణం వరకు పేర్కొన్న అంశాలపై అంగీకారం వచ్చిందని స్వరణ్‌సింగ్ పేర్కొన్నారు.

విశ్వేతర లక్ష్యాల మేరకు ఐక్యరాజ్యసమితి ఆదేశాలు పరచడానికి భారత, పాకిస్తాన్‌లు అంగీకరించి, కాశ్మీర్‌ను ముందు షరతుగా విధించకుండా ఒక దాని తర్వాత మరొక సమస్యను పరిష్కరించుకోవడానికి కృషి చేయాలని ఆయన ఫ్రకటించారు.

వియత్నాంపై ఆసియా సభ: భారత్ వ్యతిరేకత

వియత్నామ్‌సమస్యపై ఆసియాదేశాల వాయుకులతో సమావేశ జరపాలన్న ప్రతిపాదనను ప్రస్తావించి, సమస్య పరిష్కారానికి ఈ సమావేశం లోప్రయత్నిస్తుందని భారత్ భావిస్తున్నందున, దానిలో పాల్గొన బోవడంలేదని ఆయన చెప్పారు.

మనిలా సమావేశం కూడా ఎట్టి సత్ఫలితాలు సాధించలేదనే తాను విశ్వసిస్తున్నానన్నారు.

వియత్నామ్ వివాదాన్ని యుద్ధ రంగం నుండి, శాంతి సంభాషణలకు మళ్లించడానికి ప్రథమ చర్యగా ఉత్తర వియత్నాంపై అమెరికా విమాన దాడులు నిలిచి పోవాలని శ్రీ సింగ్ పునరుద్ఘాటించారు.

ఉత్తర వియత్నాంపై బాంబింగ్ ఆపేస్తే, ఏదైనా సత్ఫలితం కలుగుతుందన్న గ్యారంటీ లేదని అమెరికా చెప్తున్న వాదం భారత్‌కు తెలుగునని, అయితే బాంబులదాడి కొనసాగించడం వల్ల ఫలితం శూన్యమన్న విషయాన్ని అందరూ అంగీకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వియత్నాం విషయంలో భారత్, తన

(మిగతా 5 వ పేజీలో)



రాజుమహేంద్రతో ప్రధాని ఇందిర సమావేశం

భాట్మండూ, అక్టోబర్ 4: భారతప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ నేపాల్‌రాజు మహేంద్రదేవు,రత్నరాజ్యలక్ష్మిదేవితోకలసి తేనీటి స్వీకరించారు. శ్రీమతి గాంధి కాఠ్మండులో గంటసేపు సంభాషించారు.

ఆ తర్వాత శ్రీమతి ఇందిర పశుపతినాథ దేవాలయాన్ని సందర్శించారు.

—:o:—

అక్టోబర్ 9 న కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల సంఘం సమావేశం

న్యూఢిల్లీ అక్టోబర్ 4: కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల సంఘం అక్టోబర్ 9వ తేదీన ఇక్కడ సమావేశమవుతున్నది.

భారత్-ఉగాండా వాణిజ్య ఒప్పందంలో అవకతవకలు

పబ్లిక్ అకౌంట్స్ కమిటి పరిశీలనకు మరొక కేసు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, అక్టోబర్ 4:

పబ్లిక్ అకౌంట్స్ కమిటి పరిశీలించడానికి అత్యంతమైన మరొక కేసు యిప్పుడిప్పుడే బయటపడుతోంది. అది ఉగాండాతో వాణిజ్యం విషయమై భారతదేశం కుదుర్చుకొన్న ఒప్పందానికి సంబంధించినది.

భారత్—ఉగాండాల ఒప్పందం ఎగుమతులు తగినట్లుగా దిగుమతులు అన్న ప్రాతిపదికపై కుదుర్చుకొనబడింది. ఈ ఒప్పందం భారతదేశం ఉగాండా నుంచి 1.7 కోట్ల రూపాయల విలువగల ప్రత్తిని దిగుమతి చేసుకొన్నది. అయితే ఉగాండాకు చెల్లించుకోవలసిన మొత్తం ఎగుమతులు జరగలేదు.

దిగుమతి లైసెన్సులు జారీచేయడంలో ఉగాండా ప్రభుత్వం వైముఖ్యం చూపడమో లేక అక్కడికి ఎగుమతి అవకాశాలు భారతీయ

మిగతా 2 వ పేజీలో

ప్రధాని శ్రీమతి ఇందిరకు ఖాట్మండూలో ఘనస్వాగతం

నేపాల్ లో 3 రోజుల పర్యటన ప్రారంభం

భాట్మండూ, అక్టోబర్ 4:

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేపాల్‌లో మూడు రోజులపాటు అధికార పర్యటన జరపడానికిగాను నేడిక్కడకు వచ్చారు.

విమానాశ్రయంలో ఆమెకు, నేపాల్ మంత్రి మండలి అధ్యక్షుడు శ్రీ సూర్యబహదూర్ థాపా స్వాగతమిచ్చారు.

నేపాల్ రాజు మహేంద్ర ఆహ్వానంపై ప్రధాని యిక్కడకు వచ్చారు. ప్రధాని అయిన తర్వాత శ్రీమతి గాంధి నేపాల్ రావటం యిదే ప్రథమం.

గౌచర్ విమానాశ్రయంలో శ్రీ థాపాతో పాటు పెద్దమంది అధికారులు, ప్రజలు ఆమెకు హృదయపూర్వకమైన స్వాగతమిచ్చారు.

నేపాల్ సైనికులు సమర్పించిన సైనిక వందనం స్వీకరించిన తర్వాత, ప్రధాని శ్రీమతి గాంధి, శ్రీ థాపా ఆయన సతీమణితో కలిసి రాజుతో ప్రభుత్వ అతిథి గృహానికి వెళ్ళారు. దారి అంతా పతాకాలతో, స్వాగత తోరణాలతో అలంకరించబడింది.

పెద్దమంది నేపాలి దినపత్రికలు శ్రీమతి గాంధికి స్వాగతమిస్తూ సంపాదకీయాలు వ్రాశాయి. ఉభయ దేశాలమధ్య చిరస్థాయి సంబంధాలు ఆమె రాకతో గృహకటం కాగలవని ఆ పత్రికలు పేర్కొన్నాయి. కొన్ని ఛాయాచిత్రాలు ఆమె రాకపట్ల ఆనందం వ్యక్తం చేస్తూ ప్రత్యేక అనుబంధాలు ప్రకటించాయి.

ప్రధాని అంతటా స్కూలు పిల్లలు ప్రధానిపై పూల వాన కురిపించారు.

విమానాశ్రయంలో ఇందిర ప్రసంగం

ప్రధాని, విమానాశ్రయంలో మాట్లాడుతూ నేపాల్ ప్రజలు "దాక్షిణ్యంతో యిచ్చిన స్వాగతానికి" కృతజ్ఞత తెలిపారు. ఉభయ దేశాల ప్రజల మధ్య పూర్వం నుంచి ఉన్న సంబంధాలను ప్రస్తావించి, అవి యిప్పుడు పునః ప్రారంభ మవుతున్నవన్నారు.

ఉభయ దేశాలకు గల సంస్కృతి ఒకటేనని, హిమాలయాలు ఉభయులకూ చెందినవని ఆమె అన్నారు. తాము వర్తక పుత్రులని అనుకొంటామని, యిలాంటి సర్వత్ర మనకు తమకు కొత్త బలాన్ని, శక్తిని కలిగిస్తాయని ఆమె అభిప్రాయపడ్డారు.

ఉజ్జయినిలో కాళిదాసు జయంత్యుత్సవాలు

ఆంధ్ర ప్రభుత్వంచే రు 5 వేలు విరాళం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 4: ఉజ్జయినిలో 'కాళిదాసు జయంతి సందర్భంగా జరిగే ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 వేలను మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి విరాళంగా పంపినదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తెలియ జేశారు.

కన్నూర్ లో విద్యార్థుల దౌర్జన్య చర్యలు

బస్సులు, టెలిఫోన్ తీగల ధ్వంసం: పోలీసు కాల్పుల్లో ఒకనికి గాయాలు: దుకాణాలుమూత

కాన్పూర్, అక్టోబర్ 4:

ఇక్కడి నవాబ్‌గంజ్ సమీపంలో పెద్దసంఖ్యలో విద్యార్థులను చెదరగొట్టడానికి పోలీసులు నేడు జరిపిన కాల్పులలో ఒక వ్యక్తి గాయపడ్డాడు.

పంటలాని విద్యార్థులు నేడు విద్యార్థి చర్యలకు దిగి, ఒక బస్సు, మరొక ఎంట్రెస్టేట్ బస్సులను తగులబెట్టారు.

లక్నో విద్యార్థులు సానుభూతిగా,కాన్పూర్ విద్యార్థులు నేడు పెద్ద ప్రదర్శన జరిపారు.

అనేక చోట్ల విద్యార్థులు కుర్రలు, రాళ్ళు విసిరిన ఫలితంగా బస్సులు, టెలిఫోన్ తీగలు ధ్వంసమైనవని. వీధి దీపాలు పగిలిపోయాయి.

చిన్న బజార్‌లో విద్యార్థుల అల్లర్లను అణచివేసేందుకు పి. పి. ఎస్. కాలేజి ఆవరణలోకి పోలీసులు ప్రవేశించి లాఠీచార్జి బాష్పవాయుప్రయోగం జరపడాన్ని కళ్ళారా చూచిన కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ కె. ఎస్. సిద్ధాంత ఆఫీసు గదిలోకి తిరిగివచ్చి కుర్చీలో కూర్చున్న కొద్ది సేపటికి స్పృహతప్పిపడిపోయారు. వైద్యుని వెంటనే పిలిపించి చికిత్స చేయించారు. కాని ఆయన మధ్యాహ్నం రెండు గంటలకు మరణించారు. కాలేజీ ఆవరణలోకి పోలీసులు ప్రవేశించడానికి శ్రీ సిన్హా విరోధించారు. కాని పోలీసులు వెనుకగేటునుండి ప్రవేశించి విద్యార్థులను లాఠీ తో బాదడం ప్రారంభించారు. విద్యార్థులు ప్రతిఘటించగా పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

లక్నో, అక్టోబరు 4: గత అయిదు రోజులు లక్నోలో కొనసాగుతున్న విద్యార్థుల అల్లర్లు కాన్పూరు, అలహాబాద్, గోరఖ్‌పూరు, మరికొన్ని పట్టణాలకు వ్యాపించాయి.

కాన్పూరులో నిన్న విద్యుత్ సరఫరాను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. ఈ సంఘర్షణలో 42 మందిని అరెస్టు చేశారు.

8వ తరగతి పబ్లిక్ పరీక్ష రద్దుకుసూచన

హైదరాబాద్, అక్టోబర్ 4: గత ఏడాది ప్రవేశపెట్టబడిన ఎనిమిదవ తరగతి కామన్ పరీక్షలను రద్దు చేయడంపట్ల నేడిక్కడ రాష్ట్ర సచివాలయంలో జరిగిన శాసనసభ్యుల విద్యావేత్తల సలహా సంఘం సమావేశంలో మెజారిటీ సభ్యులు సముఖత్వాన్ని వ్యక్తంచేశారు.

నేటి సమావేశంలోని చర్చలకు సంబంధించిన ఒక వర్తమానాన్ని రాష్ట్ర మంత్రివర్గానికి సమర్పిస్తారు.

విద్యపై కొఠారి సంఘం నివేదికను పరిశీలించి అధికారుల సంఘం చేసిన సిఫారసులను ఈ సమావేశంలో చర్చించారు. జూనియర్ కళాశాలల్లో రెండేళ్ల ప్రీ—యూనివర్సిటీ కోర్సును ప్రవేశపెట్టాలని వారు పేర్కొన్నారు. ఈ జూనియర్ కళాశాలల నిర్వహణకు ప్రత్యేకమైన బోర్డును ఏర్పాటుచేయాలని అందరూ అభిప్రాయపడ్డారు. సెకెండరీ విద్యా దశలో ఎక్కడో ఒక దశలో నిర్బంధంగా వృత్తి శిక్షణ జరపాలన్నారు. ప్రాథమిక దశలో ఇంగ్లీషును ప్రవేశపెట్టడాన్ని వారు నిరాకరించారు.



అత్యంత నేర్పు గల
ఉత్తమ-శిల్పనైపుణ్యాం
అల్లిక
గ్వాలియర్ సూటింగ్
ఏడాది పొడుగునా ధరించుటకు మంచిది
అంచులలో నేయబడిన 'GWALIOR SUITING' మార్కుకోసం చూడండి అదే మీకు గ్యారంటీ.

రేపే విడుదల!

శ్రీకృష్ణసాయి ఫిలిం
మనసే మందిరం
రచన,స్వీయనిర్దేశకత్వం శ్రీధర్
సంగీతం: రాజేశ్వరరావు

Panama 20 CIGARETTES
అనేక విధముల మొదటిది!
పనామా సిగరెట్
హాయిని గొలిపే, మన్నికైన పొగ నిచ్చుటకు ఏరి కోరిన వర్జీనియా పొగాకులతో మిశ్రమించబడిన పనామా అనేకాది జనుల ఎన్నికకు మొదటిది.
భారతదేశమంతటా అత్యధికంగా అమ్మబడే ఆ తరగతి బ్రాండ్‌లలో పనామా యొక్క స్థానము మొదటిది.
అధికమవుతున్న ప్రజాదరణతో దేశములో బాలా భాగములందు పనామా అందుకున్న స్థానం ముమ్మటికీ మొదటిది.
తమ నామ ప్రాముఖ్యతకు వచ్చిన 20 సిగరెట్లుండే ప్యాకెట్‌ను 20 ఏండ్లకు పైగానే అమలులోకి తెచ్చుటలో పనామా బ్రాండ్ మొదటిది.
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-56.
భారతదేశమందు ఇట్టి పరిణామాల్లో పెద్ద స్వదేశీయ సంస్థ.
GT(P)-651 TEL Greens' A692

ఏజంట్లు కావలయును

ఈ క్రింది ఊళ్ళలో ఆంధ్ర పత్రిక దినపత్రిక వచ్చితీరవలసి, మరియు భారతుల ఆంధ్రుల బాధ్యతపై విక్రయించుకొనుటకు సబ్ఏజెంట్లు కావలెను.

ఊరు:	జిల్లా:
అయితాపురం	తూర్పు గోదావరి
సీతానగరం	తూర్పు గోదావరి
రాజానగరం	తూర్పు గోదావరి

కావలసినవి: ఆంధ్రపత్రిక

స్వరణ్ సింగ్‌కు పీర్జాదా విందు

ఈ 5 న ఏర్పాటు

న్యూఢిల్లీ, అక్టోబర్ 3 : పాకిస్థాన్ విదేశాంగమంత్రి శ్రీ షరీఫుద్దీన్ పీర్జాదా ఈ నెల 5 తేదీన ఇస్తున్న విందులో భారత విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ శ్రీ పీర్జాదాను కలుసుకుంటారు.

డేవిస్ కప్

వాటంబేపై కృష్ణన్ గెలుపు

టోక్యో, అక్టోబర్ 3 భారత టెన్నిస్ ఛాంపియన్ రామనాథన్ కృష్ణన్ జపాన్ అటగాడు వాటంబేను 6.2, 7–5, 6.0 స్కోరుతో ఓడించి డేవిస్ కప్ తూర్పుమండలం ఫైనల్స్‌తో తొలి విజయం సాధించారు.

29 సంవత్సరాల వయస్సుగల కృష్ణన్ 24 సంవత్సరాల వయస్సుగల వాటంబేను ఓడించి విజేతగా ప్రకటనకు నిచ్చింది. కృష్ణన్ గట్టి ప్రతిఘటనలను ఎదుర్కొన వలసివచ్చింది. కానిమార్డన్ తంగ ఆడలేరోపంగెల్చుకున్నాడు. వాటంబేను కృష్ణన్‌ఓడించడానికి ఒక గంట 15 నిముషాలు పట్టింది.

బసామొఖిగులోపై భారత్ అటగాడు ప్రేమ్‌జిత్‌లాల్ గెలుపొందాడు. స్కోరు : 2–6, 8–6, 7–5, 10–8.

బ్యాడ్మింటన్ లో మైసూరుపై కేరళ గెలుపు

తిరువేంద్రం, అక్టోబరు 4: దక్షిణమండల అంతర్విశ్వవిద్యాలయాల బ్యాడ్మింటన్ పోటీలలో కేరళజట్టు నిన్న మైసూరు, ఆంధ్ర జట్లతో పోటీలో సెమీఫైనల్స్‌కు చేరుకొన్నది. సెమీ ఫైనల్స్‌లో ఉస్మానియా కేరళ జట్లు సరిగా పోటీ పడుతుంది.

మంగళవారం పోటీలో నాగపూర్ జట్టు ఆంధ్ర జట్టుపై 3–0 మ్యాచ్‌లతో పోడించి సెమీఫైనల్స్‌కు చేరుకొన్నది.

క్వార్టర్ ఫైనల్స్‌లో కైలూరులకంగా గెలిచిన కర్నాటక జట్టు నాగపూర్‌జట్టుకు సెమీ ఫైనల్స్‌లో ఎదురుకొంటుంది.

స్త్రీలకు పోటీ నాగపూర్‌జట్టు ఉస్మానియా జట్టుపై 2–0 మ్యాచ్‌లతో పోడించి సెమీ ఫైనల్స్‌కు చేరుకొన్నది. స్త్రీలకు చెందినంతవరకు సెమీఫైనల్స్‌లో ఆంధ్ర, కేరళజట్లు పోల్చుకొంటాయి.

ఆంధ్ర, నాగపూర్ జట్ల (పురుషులు) మధ్య జరిగిన ఆట ఫలితాలివి. సోని (నాగపూర్) గెలరాజన్ (ఆంధ్ర)పు 15–11, 15–6 గేముల తేడాతో అగర్వాల్ (నాగపూర్) మనోహర్ (ఆంధ్ర)పు 17–15, 15–3 గేముల తేడాతో, అగర్వాల్, అయ్యలు (నాగపూర్) కలసి సుబరాజు, మనోహర్ (ఆంధ్ర)లను 18–15, 15–7 గేముల తేడాతో పోడించారు.

బాస్కెట్‌బాల్ మైసూర్‌పై సర్వీసెస్ గెలుపు

మద్రాసు, అక్టోబర్ 3: విన్న ఇక్కడ ప్రారంభమైన ఫ్రీ ఆఫ్ యిండియన్ బాస్కెట్‌బాల్ పోటీలలో భారతదేశపు ఛాంపియన్స్ అయిన సర్వీసెస్ జట్టు మైసూరు జట్టును 81–48 పాయింట్లతో పోడించింది.

సర్వీసెస్‌జట్టు వాయుసేన సర్జీత్‌సింగ్ ఒక్కడే 19 పాయింట్లను సాధించాడు. కుపిలిమ్ 14 పాయింట్లను, వారిదత్ 12 పాయింట్లను తెచ్చారు.

శ్రీ పి. వి. నరశింహారావు

హైదరాబాద్, అక్టోబర్ 4. న్యాయశాఖ మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు అక్టోబర్ 5వ తేదీన విజయవాడ వెళుతున్నారు. అక్కడ నుంచి బందరు వెడతారు. అక్టోబర్ 6వ ఇమ్మట, 7వ ఇమ్మటలం మందిర్యంచి 8వ ఇక్కడకు వస్తారు.

శిశు సంక్షేమంపట్ల ఇతోధికమైన శ్రద్ధ

హైద్రాబాద్ సభలో మంత్రి మీర్ అహ్మద్ అలీఖాన్

విజ్ఞప్తి: తగిన నిధులు లేవని కమిషనర్ వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 4 : జాతికి గొప్ప సంపద బాలలేనని, వారి సంక్షేమం పట్ల హెచ్చు శ్రద్ధను వహించవలసి ఉన్నదని రాష్ట్ర ఆంతరంగిక శాఖా మంత్రి మీర్ అహ్మద్ అలీఖాన్ నిన్న సాయంకాలం ఇక్కడ చెప్పారు.

బహదూర్‌పురాలో 12వ శిశు సంక్షేమ కేంద్రానికి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ ప్రారంభోత్సవం చేస్తూ, స్వాతంత్ర్యం రాకముందు భారతీయుని సగటు వయస్సు 20–30 మధ్య ఉండేదని, విదేశీయులు శిశు సంక్షేమం పట్ల శ్రద్ధ చూపక పోవడమే ఇందుకు కారణమని అన్నారు.

స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత ప్రజల, పిల్లల ఆరోగ్యాన్ని పరిరక్షించడం కోసం ప్రభుత్వం పెద్దకు చర్యలను తీసుకున్నదని ఆయన చెప్పారు.

ప్రభుత్వంతో పాటు నగర పాలక సంఘం కూడా శిశు సంక్షేమ బాధ్యతను స్వీకరించి శిశుసంక్షేమ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నదని ఆయన అన్నారు.

శాటరీ ఇన్‌స్పెక్టర్ల ప్రతిరోజు ఉదయం యూనిఫారాలతో తమతమ ప్రాంతాలలోని వీధులకు వెళ్ళి వీధులు శుభ్రంగా ఉండేటట్లు చూడాలని ఆయన సూచించారు.

మునిసిపల్ కమిషనర్ శ్రీ అజిత్ సింగ్ మాట్లాడుతూ నగర పాలక సంఘం వారు ఏ విభాగాలలో 12 శిశు సంక్షేమ కేంద్రాలను నిర్వహిస్తాయని ప్రతి కేంద్రంలోను తగిన వైద్య సిబ్బందితో కుటుంబ నియంత్రణ విభాగం కూడా ఉండగలదని మరొక వారం రోజులలో 12 కుటుంబ నియంత్రణ విభాగాలు ఏర్పాటవుతాయని తెలియచేశారు.

జనాభా సంఖ్య ఎక్కువగా ఉన్నందువల్ల ఇప్పటి శిశు సంక్షేమ కేంద్రాలు సరిపోవని, అయితే నిధుల కొరత దృష్ట్యా అదనపు కేంద్రాలను నగర పాలక సంఘం ప్రారంభించ జాలదని ఆయన అన్నారు.

నగర పాలక సంఘం పరిమిత వనరుల తోటే పౌరులకు అవసరమైన సౌకర్యాలను కలుగచేయడానికి ప్రయత్నిస్తున్నదని, పాత బస్తీ అభివృద్ధి పట్ల హెచ్చు శ్రద్ధను తీసుకొంటున్నామని ఇందుకోసం 10 లక్షల రూపాయలను కేటాయించడం జరిగిందని ఆయన తెలిపారు. అభివృద్ధి చెందని ప్రాంతాల అభివృద్ధి కోసం కేటాయించిన మూడు లక్షల రూపాయలలో అధిక భాగాన్ని పాత బస్తీ అభివృద్ధికి వినియోగించడం జరుగుతుందన్నారు.

నగర మేయర్ శ్రీ అక్బర్ అలీఖాన్ తమ అధ్యక్షోపన్యాసంలో 14 లక్షల జనాభా గల నగరంలో 12 శిశు సంక్షేమ కేంద్రాలు సరిపోవని అన్నారు. ఇలాంటి కేంద్రాలను కల్పించేందుకు నగర పాలక సంస్థ అధీనంలో తగినంతగా నిధులు లేకపోవడం శోచనీయమని, పౌరుల రాష్ట్రాలలోని మునిసిపాలిటీలతో పోల్చి చూస్తే ఈ నగర పాలక సంస్థ నిధులు చాలా తక్కువని అన్నారు. ఎంతో కష్టం మీద ఈ ఏడాది బడ్జెట్‌లోను 3.70 కోట్లను పెంచామన్నారు. నగరపాలకో పాదుపు చర్యలను అనుసరిస్తూ తద్వారా సుమారుగా నిధులను ప్రజా సౌకర్యాల కల్పనకు వినియోగించ గలుగుతామని ఆయన చెప్పారు.

వార్డ్ కార్పొరేటర్ శ్రీ కె. ఆర్. కృష్ణస్వామి స్వాగతం చెప్పారు. స్థానిక సంఘం అధ్యక్షుడు శ్రీ రాజలింగయ్య వందన సమర్పణ చేశారు.

కాశ్మీర్ మంత్రి కుమారుల అరెస్టు

జమ్మూ, అక్టోబర్ 4 : ఇక్కడి చర్చి ఆవరణలోకి అక్రమంగా ప్రవేశించినందుకుగాను కాశ్మీరు పునరావాసశాఖామంత్రి శ్రీ త్రిలోచన్ దత్ కుమారులను ఇద్దరిని జమ్మూ పోలీసులు నేటి ఉదయం అరెస్టు చేశారు.

చర్చి అధికారులు ఈ ఇద్దరిపై పోలీసులకు ఫిర్యాదుచేశారు.

పునరావాసశాఖ మంత్రి కుమారుల దుష్ప్రవర్తనకు విరసంగా జమ్మూ విద్యార్థులు వారం క్రితం ప్రదర్శనలూ జరిపారు.

తన కుమారులు నిజంగా నేరం చేసినట్లయితే వారిపై చర్య తీసుకోవలసిందని మంత్రి అధికారులకు ఆదేశించారు.

బెల్గాం విభజన వార్త

జాల్‌కోట, అక్టోబర్ 4 : మైసూరు మహారాష్ట్ర సరిహద్దు వివాదం పరిష్కారం అవుతున్నదనీ, బెల్గాం నగరాన్ని విభజించాలనీ మాము సూచించలేదని, మైసూరు ముఖ్య మంత్రి శ్రీ విజలింగప్ప నిన్న యిక్కడ చెప్పారు.

ఆంధ్ర రైతుల ఢిల్లీ యాత్ర

నవంబర్ 15 న

విజయవాడనుంచి ప్రారంభం

హైదరాబాద్, అక్టోబర్ 4: కృష్ణా, గోదావరి, కొల్లేరు ప్రాంతాల రైతుల ప్రతినిధివర్గం ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పెద్దిరెడ్డితమ్మారెడ్డి నాయకత్వాన నవంబర్ 15 న సాయంకాలం విజయవాడనుంచి ప్రత్యేకరైలులో న్యూఢిల్లీలో బయల్దేరి వెడుతుంది.

నిర్వాహక సంఘం కార్యదర్శులు శ్రీ గోకరాజు రామచంద్రరాజు, శ్రీ వి. పి. సుందరరావుగారు, ప్రతినిధివర్గం సభ్యులను చేర్చుకొనడానికిగాను స్థానాలోనే అయా జిల్లాలలో పర్యటిస్తారు.

ఆంధ్రప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్ కన్వీనర్ శ్రీ పి. బారెడ్డి ఒక పత్రికా ప్రకటనచేస్తూ ప్రతినిధివర్గంలో పాల్గొనేవారు విజయవాడలోని శ్రీ కొండా వెంకటప్పయ్యగారి కార్యాలయం తోను ఏలూరులోని జిల్లాకాంగ్రెస్ కార్యాలయంతోను సంప్రతించవలసిందిగాకోరారు.

30500 కింటాల్స్ ధాన్యం పట్టివేత

బందరు, అక్టోబర్ 4 : కృష్ణాజిల్లా నుండి పశ్చిమ గోదావరి జిల్లాకు దొంగ రవాణా కాబడుతున్న ధాన్యంను కృష్ణాజిల్లా సివిల్ సప్లయీస్ లఫీనరు శ్రీ ఎన్. బాలాజీసింగు నేటి ప్రాంతః కాలంలో పట్టివేశారు. ఈ పరుకు స్థానిక వాడకాల నిమిత్తం కైకలూరులోని శ్రీ రామారెడ్డిమిల్‌కు ఈ అధికారి అప్పగించారు.

కైకలూరు, ఉప్పుటేరువుండి 4 లారీలలో రవాణా అవుతున్న ఈ ధాన్యం 30500 క్వింటాల్స్. దీని విలువ ప్రభుత్వ ధర ప్రకారం రు. 11650 లు అని చెప్పబడింది.

(వ్రు. వి.)

కాంగ్రెస్‌ను గద్దె దింపడానికి దేశ ప్రజలలో ఆతృత

రామమనోహర్ లోహియా ప్రకటన: ఇందుకుసమయంఆసన్నమైనట్లు వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 4 : కాంగ్రెస్ పరిపాలనపై ప్రజల విశ్వాసాన్ని కోల్పోతున్నదనీ, కాంగ్రెసేతర ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసేందుకు వారు వివిధ చర్యలను తీసుకొనే విషయాన్ని పరిశీలిస్తున్నారు. కాంగ్రెసుపార్టీని గద్దెనుంచి దింపాలని ప్రజలు ఆతృత చెందుతున్నారు. అది త్వరలో జరుగబోతున్నది" అని సోషలిస్టుపార్టీ నాయకుడు డాక్టర్ రామమనోహర్‌లోహియా నిడిక్కడ విలేకరులతో అన్నారు.

డాక్టర్ లోహియా ఇలా అన్నారు : "కాంగ్రెసుకు ప్రత్యామ్నాయంకావాలి ఏకైక ప్రతిపక్షమేదీ లేదడం, పచ్చి సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెసేతరపక్షాలువోట్లలోటీలకనుచిరోధించడానికి జరిగిన ప్రయత్నాలు పూర్తిగా విజయం కాలేదని అవడం నిజమేకాని, ఇవి అధిగమించ వలసిన ఆటంకాలు కావు. ఉదాహరణకు దేశంలో పెద్ద రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్‌నే తీసుకుందాం. అక్కడి ప్రతిపక్షాలు ఒకదానితో ఒకటి కలహించుకున్నప్పటికీ, గత మూడు సార్వత్రిక ఎన్నికలలోను ప్రతిపక్షాలూ కాంగ్రెసుపార్టీ మెజారిటీకంటే రెండింతలు మించి స్థానాలు కోల్పోయాయి. 1952లో కాంగ్రెసు 42శాతాలు కోల్పోగా, 1957 లో 83 స్థానాలు 1962లో 176 స్థానాలు అది కోల్పోయింది.

"ప్రతి సార్వత్రిక ఎన్నికలలోను కాంగ్రెస్ పార్టీ "వోటు కొనుగోళ్ళను" కనుగొనుడం గమనార్హం. కాంగ్రెసుపార్టీ మెజారిటీ ఎలా జరుగుతుందో వోటర్లు వోటుకోసం అభ్యర్థించడం. సమాజ వర్గంలోని కీలక వర్గాలు అది చ్యుతం చేయడిస్తుంది. వారి కాంగ్రెసుకు అవసరమైన వోట్లను సంపాదిస్తారు. ఈ "కాంట్రాక్టు వోట్లు" పద్ధతి యావద్భారత దేశంలోనూఉన్నది. అయితే వోటు కాంట్రాక్టర్లకు' ఏదో కొంత ఇచ్చే సౌకర్యం ప్రతిపక్షాలకు లేనందువల్ల ఈ పై పద్ధతిని అవి అవలంభించడంలేదు .

విలేకరులు అడిగిన ప్రశ్నలకు శ్రీ లోహియా సమాధానమిస్తూ, కాంగ్రెసేతర ప్రభుత్వ స్థాపన సమస్యను సరిగా ప్రతి పక్షాలు అంత శ్రద్ధగా పరిశీలించలేదని,కాని ఆ దిశగా కృషి ఆరంభమైనదని, అన్నారు.

ఏ రాష్ట్రంలోనైనా కాంగ్రెసేతర ప్రభుత్వం మందుగా నిర్దిష్ట కాలంవరకు పదవిలో ఉండాలన్న ఆకాంక్షకు, ప్రజలకు పెద్ద ఎత్తున మంచిని చేయాలన్న కోర్కెకుమధ్య తులనాత్మక త్వాన్ని ఎలా సాధించాలన్న విషయాన్ని గురించి పరిశీలించాలని ఆయన చెప్పారు. కాంగ్రెసేతర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనుమానాల లోనే కేంద్రప్రభుత్వంతో సంఘర్షణకు దిగాలన్న ఆతృతతో ఉండాలని తాను సూచించడం లేదన్నారు. కాంగ్రెసేతరప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వంకన్నా మేలన్న అభిప్రాయాన్ని ఈ ఆరు నెలల కాలంలో ప్రజలలో కల్పించవలసి ఉందన్నారు.

ఏ రాష్ట్రంలోనైనా కాంగ్రెసేతర ప్రభుత్వం ఏదో ఒక మంచికార్యాన్ని చేసినట్లయితే కేంద్రంలోని కాంగ్రెస్ప్రభుత్వాన్ని గద్దె దించడానికి వాంఛిస్తారని జరుగగలదని ఆయన అన్నారు.

కాంగ్రెసు కార్యక్రమాలను చేబట్టి, బహిరంగంగా వాటిని గురించి చెప్పి ప్రతిపక్షాలు వాటిపై చర్చలుకూడా జరుపుతున్నదని ఆయన అన్నారు. ఉదాహరణకు అవినీతి నిరోధానికిగాను వ్యక్తిగతమైన ఖర్చుపై ఒక అదుపు విధించడానికి వారొక కార్యక్రమాన్ని చేబట్టవచ్చునని అందరికంటే ఎవరు దెబ్బతిన్నా ఫర్వాలేదని ఆయన అన్నారు.

ఖర్చు నిర్దిష్ట పరిమితి నంకకు పరుగు లూపాయలు ఉండాలని, మిగతా సొమ్మును, అదాయాన్ని నిర్బంధ పొదుపుకింద ప్రభుత్వానికి జమకట్టించాలని ఆ విధంగా జమ అయిన సొమ్మును పరిశ్రమల్లో పెట్టుబడిపెట్టాలని ఆయన చెప్పారు.

సాంఘికాభ్యుదయకరమైన పంథాలను అధికారులు వ్యాపారస్తులు రాజకీయ అధికారాన్ని దుర్వినియోగంచేసి సమకూర్చుకున్న జప్తుత్వాలను గురించి దర్యాప్తు జరపడానికి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌వంటి శాశ్వత సంస్థాన్ని నెలకొల్పవచ్చునికూడా ఆయన చెప్పారు.

రాజకీయ అధికారంద్వారా ఐశ్వర్యం సంపాదించబడినదనీ, సంఘం నిరూపించిన వెంటనే దాని స్వాధీనపరచుకోవలన్నారు. అలాంటి చర్యవల్ల దేశంలో విజాయితీ ఏర్పడుతుందని ఆయన చెప్పారు.

ప్రస్తుతం రాజకీయ పార్టీలు ఉన్నాయి కార్యక్రమాలను ఏర్పాటు చేసుకుంటున్నప్పటికీ, వాటిలో విద్యాధికులున్నారని విధి లేదని అయన మన్యంచారు. ఈ కార్యక్రమాలన్నీ పార్టీల స్వభావాన్ని కల్పుతాయనీ, ప్రజల భావాలపట్టి ఏర్పడినవని ఆయన చెప్పారు. ప్రజల అలోచనాపరులని ముందుకుపోకుండా అలాంటి ఉన్నతశ్రేణి కార్యక్రమాలు చేపట్టాముష్టన పడడం లేదని చెప్పారు.

కాంగ్రెసేతరప్రభుత్వం ఏమి చేయగలదో ప్రతిపక్షాలు బహిరంగంగానే చెప్పవలసిన అవసరం ఉందనీ ప్రజలు పార్టీలను వాటిని గురించి చిత్తశుద్ధిలో అలోచించే వీలు కలుగుతుందన్నారు. కార్యక్రమాలపై బహిరంగంగా చర్చలు జరుపనేసినదని అన్నారు. ప్రతిపక్షాలకు తాము లేఖలు వ్రాశామన్నారు. జవాబులు స్వతంత్రంగా ఉన్నవని తెలిపారు.

ఆంధ్ర చరిత్రతో పెనవేసుకు పోయిన దేశభక్తుని జీవితం

శతజయంతి సభలో తెన్నేటి జోహార్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 4 : దేశ భక్త శ్రీ కొండా వెంకటప్పయ్య పంతులుగారితో తమకు గుంటూరులోనే పరిచయమైందనీ, ఆయన చరిత్ర చదువుతూ ఉంటే భారతదేశమంతటా ఆ నాటి ఉద్యమం తమకు కళ్ళకు కట్టినట్లు కనిపిస్తున్నదనీ, మొన్న యిక్కడ రవీంద్ర భారతిలో జరిగిన దేశభక్తుని శత జయంత్యుత్సవ సభలో శ్రీ తెన్నేటి విశ్వనాథం పేర్కొన్నారు.

సభకు శాసన సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు.

ఆంధ్ర దేశం అంటే దేశభక్తునికీ, దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారికీ తెలిసినంత మరొకరికి తెలియదని తాము అనుకుంటూ ఉంటామనీ, దేశోద్ధారకులు ఆంధ్రపత్రికను బొంబాయిలో స్థాపించిన నిమ్మటి, అందులో ప్రాచీన ఆయన అక్షరాలు ఈ రోజుకు కూడా పులకరింత కలిగిస్తాయనీ శ్రీ విశ్వనాథం అన్నారు.

1920 నుంచి 1947 వరకు భారత దేశంలో, ముఖ్యంగా ఆంధ్ర దేశంలో, జిల్లా జిల్లాలో వీరపురుషుల చేపట్టిన కార్యక్రమాలు, జరిగిన సంఘటనలు చరిత్ర పుటలలోకి తెచ్చినందు వల్ల, విద్యార్థులు ఉత్తేజితులవు రని ఆయన చెప్పారు.

దేశ భక్తుని జీవితం ఆంధ్రదేశ చరిత్రతో అంటిపెట్టి పెనవేసుకు పోయిందని చెబుతూ, "పెదనందిపాడు పిన్నల నిరక్షర తోడ్పడుమాన్ని, మరి కొన్ని సంఘటనలను ఉదహరించారు.

శ్రీ తిమ్మారెడ్డి జోహార్లు

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత దేశం పట్టాలు తప్పిన రైలు బండి వలె పతన మార్గాన్ని నడుస్తున్నదని చెబుతూ, బండి నుంచి కొందరు కిందకు దిగి బండి చక్రమంగా నడవడానికి ప్రయత్నించడం ఎంత అవసరమో పంతులుగారి వలె కొందరు నిరాసక్త భావంతో ప్రజాసంగంలోకి అడుగు పెట్టి, దేశాన్ని ముందుకు నడపడానికి నడుము కట్టడం అంత అవసరం అన్నారు.

శ్రీ వావిలాల శ్రద్ధాంజలి

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య మాట్లాడుతూ, ఆంధ్రలో ఉద్యమాలను సృష్టించి బ్రిటిష్ వారిని పారదోలత్రించిన వ్యక్తి పంతులు గారు అని అన్నారు. గాంధీజీ బోధించిన అహింసకు ప్రజలు తలబగ్గి, ఆ నాడు బ్రిటిష్ పోలీసుల లాటీ దెబ్బలకు గురి అయిన సంఘటనలు, దేశ భక్తుని నాయకత్వం అంటే వారికి కలిగే ఉత్సాహం, ఉద్రేకం గురించి వివరించారు.

శ్రీ చింతమనేని భావయ్య చౌదరి కూడా ప్రసంగించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధ్యక్షులు శ్రీ దివాకర్ల వెంకటావధాని, శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి దేశ భక్తునిపై పద్యాలు చదివారు.

దేశ భక్తుని కుమార్తె శ్రీమతి కొండా పార్వతిదేవి తమ తండ్రిగారి శతజయంతి జరపడానికి అంగీకరించి, అందుకు ఏర్పాట్లు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి శత జయంతి ఉత్సవ సమితికి కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి జోహార్లు

మహా పురుషులు పలువురు దేశం కోసం చూపిన పట్టుదల, చేసిన కృషి, త్యాగశీలత, నీతి నిజాయితీ, సత్య వర్తనల గూర్చి ఈ తరం వారికి తెలియచెప్పకపోతే దేశానికి భవిష్యత్తు ఉండదేమోనని భయపడుతున్నారని ముఖ్య మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అన్నారు.

ఇటువంటి సభలు, సమావేశాలు, బహిరంగ ప్రదేశాలలో జరపడం అవసరమనీ, అందువలన యువకులు, విద్యార్థులు, అధిక సంఖ్యలో హాజరు కావడానికి వీలుగా ఉంటుందనీ, వారు హాజరై, ప్రసంగాల చరిత్రలను గూర్చి తెలుసుకొనగలే ఆ సభకు కళారాదని తాము అభిప్రాయ పడుతున్నామని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

శ్రీయుతులు ప్రకాశం, పట్టాభి, ఎస్వీ దాత ప్రభృతి పెద్దలు, దేశం కోసం చేసిన సేవను ఈ సందర్భంలో ముఖ్యమంత్రి ప్రస్తావించి వారు ఏ ఆశయాల కొరకు తమ సర్వస్వం అర్పించి పోరాటం చేశారో అందుకు మనం కూడా అంకితం కావాలని కూడా తమ ప్రసంగం ముగిస్తూ చెప్పారు.

న్యూయార్క్, మాస్కో రవాణా విమాన సర్వీసు

వాషింగ్టన్, అక్టోబర్ 4 : న్యూయార్క్, మాస్కోల మధ్య పరకలు రవాణా చేసే విమాన సర్వీసులను ప్రారంభించేందుకు 1961 లో కుదుర్చుకున్న ఒప్పందాన్ని అమలుపరచడానికి అమెరికా, రష్యాలు అంగీకరించినట్లు అమెరికా విదేశాంగ శాఖ నిన్న ఇక్కడ ప్రకటించింది.

ఈ ఒప్పందం 1961లోనే కుదిరినప్పటికీ, ఆ ఏడాదిలో బెర్లిన్ సంక్షోభం తల ఎత్తిన భయంతో అమలు జరిపేందుకు అమెరికా సిద్ధపడలేదు.

కొన్నిమనస్పర్థలు పరిష్కరించ వలసి ఉన్నప్పటికీ, న్యూయార్క్, మాస్కోల మధ్య రవాణా విమాన సర్వీసులు 1967 వసంత కాలంలో ప్రారంభం కావచ్చునని భావిస్తున్నట్లు తెలిసింది.

'సోవియట్ ఎయిర్ లైన్ ఏరోఫ్లోట్' సంస్థ, 'పాన్ అమెరికన్ వరల్డ్ ఎయిర్ వేస్' సంస్థ ప్రతినిధులు చర్చలు జరిపిన అనంతరం ఈ ప్రకటన వెలువడినట్లు

వియత్నాం సమస్యపై రష్యాతో తమకు విభేదాలు ఉన్నప్పటికీ, అంగీకారయుతమైన విషయాలలో పరస్పరం సహకరించుకునేందుకు అభ్యంతరం లేదని తాము తరచు చేస్తున్న ప్రకటనను కార్యరూపంలో పెట్టడానికే ఈ ఒప్పందాన్ని అమలు పరుస్తున్నట్లు అమెరికా విదేశాంగ శాఖ వివరించింది.

రెండు దేశాల జాతీయ విధానాలతో విభిన్నం లేకుండా పరస్పరం సహకరించుకొనడానికి రవాణా విమాన సర్వీసు ఉపకరించ గలదని అమెరికా భావిస్తున్నది.

ఈ ఒప్పందంపై చర్చలు తిరిగి ప్రారంభించాలన్న నిర్ణయం, గత వారంలో అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్‌రస్క్, సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రి గ్రోమికో న్యూయార్క్‌లో సమితి సర్వప్రతినిధి సమావేశం సందర్భంలో కలుసుకున్నప్పుడు గైకొన్నారు.

అమెరికాఅధికారవర్గాల వ్యాఖ్య

మాస్కో, న్యూయార్క్‌ల మధ్య రవాణా విమాన సర్వీసును ప్రారంభించాలని రష్యా తీసుకున్న నిర్ణయం పట్ల అమెరికన్ అధికారులు హర్షం వ్యక్తంచేశారు.

కాని రష్యన్లతో సంబంధాలు పెంపొందించుకోడానికి వియత్నాం సమస్య తీవ్ర ఆటంకంగా ఉన్నదని వారు అభిప్రాయపడ్డారు.

ఉగాండాతో వాణిజ్యం

1 వ పేజీ తరువాయి

ఎగుమతిదారులకు అంత ఆకర్షణీయంగా లేక పోవడమో దీనికి కారణమై వుంటుంది.

ఏది ఎలా వున్నా భారతీయ జవుళిమిల్లుల వారు 1.7 కోట్ల రూపాయల విలువకల్గిన ప్రత్తిని దిగుమతి చేసుకొన్నారు. దీనికి విదేశీ మారక ద్రవ్యంలో తమకు సొమ్మును చెల్లించ వలసిందిగా ఉగాండా ఎగుమతిదారుల్లు ఇప్పుడు ఒత్తిడి చేస్తున్నారు.

దానిపై భారతీయ వస్త్రవులను దిగుమతి చేసుకొనవలసిందిగా ఉగాండా ప్రభుత్వాన్ని కోరడానికిగాను ప్రభుత్వ వాణిజ్యసంస్థ ప్రతినిధివర్గం ఒకటి అక్కడకు వెళ్ళింది.

ఇదిలా వుండగా ఇంతవరకు దిగుమతి చేసుకొన్న ప్రత్తికి సొమ్మును చెల్లించాలన్న అభిప్రాయాలు కొన్ని దేశంలో వెలువడుతున్నాయి. దీనితో ప్రస్తుతం సర్కార్ సంఘం పరిశీలనలో వున్న భూతలింగం కేసు రూపాన్ని ఇది ధరిస్తాంది. భూతలింగం కేసులో కొన్నిరకాల ఉక్కును ఎగుమతి చేయాలన్న నిర్దిష్టమైన షరతుపై ఒక సంస్థకు దిగుమతి లైసెన్సును యివ్వడం జరిగింది. ఆ సంస్థ ఉక్కును ఎగుమతి చేయకుండా సరకులను దిగుమతి చేసుకొన్నది. ఇక్కడ కొన్ని సంస్థలు ఉగాండానుంచి ప్రత్తిని దిగుమతి చేసుకొన్నాయి. కాగా ఒక సంస్థ లేదా కొన్ని సంస్థలు ఉగాండాకు సరకులను ఎగుమతి చేయడంలో విఫలమైనాయి. ఇందులో ఎక్షేంజీమీటంటే ఈ లావాదేవీలన్నీ ప్రభుత్వ వాణిజ్యసంస్థద్వారానే జరిగాయి.

ప్రభుత్వ వాణిజ్యసంస్థ లాభం ప్రాతిపదికపైనే పనిచేస్తాంది. ప్రత్తిని దిగుమతి చేసుకొన్న సంస్థలు, సరకులను ఉగాండాకు ఎగుమతి చేయవలసివున్న సంస్థలు లాభం ప్రాతిపదికపైనే నిర్వహించబడుతున్నాయి.

ఏది ఏమైనా 1970 సంవత్సరపు పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీ ఈ వ్యవహారాన్ని అటో యిటో తేల్చవచ్చును.

టోక్యో, అక్టోబరు 4: డేవిస్ కప్ టెన్నిస్ పోటీలలో భారతీయ అటగాడ్రైన రామనాథన్ కృష్ణన్ జపాన్ అటగాడు టోక్యోలో టెన్నిస్‌లోనుంచి నిష్క్రమించినట్లు తెలుస్తున్నాడు.

దక్షిణ రైల్వే

విజయవాడ డివిజన్—మెకానికల్ బ్రాంచి

టెండరు నోటీసు

తాడేపల్లి స్టేషనుయార్డులో లోకో యార్డులో 1—1—67 నుండి 31—12—67 తేదీ వరకు గల 12 నెలల కాలములో బూడిద ప్రోగుపెట్టుటకు మరియు దానిబొగ్గు యేలు పనులకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

2) టెండర్లను సీలువేసిన కవర్లలో,నిర్ణీత ఫారములలో మాత్రమే దాఖలు చేయవలెను. పదరు టెండరు ఫారముల ఖరీదు క్రింద అయిదు రూపాయలు (ఈ సొమ్ము యే స్థితిలో గాని తిరుగు జమకాదు.) మాత్రము డివిజనల్ పే మాస్టర్, దక్షిణరైల్వే, విజయవాడవారికి చెల్లించి, పొందిన రశీదును డివిజనల్ సూపరింటెండెంటు(మెకానికల్), దక్షిణ రైల్వే, ఎస్. జి. వో. ఆఫీస్, మద్రాసు—3 వారికి దాఖలుపర్చి యీ ఫారమును పొందవలెను.

3) పర్యవసిన టెండర్లు సరి సరాసరి పరిమాణము, టెండరు విలువ మరియు టెండరర్లు చెల్లించవలసిన ధరావత్తు సొమ్ము ఈ క్రింద తెలుపబడియున్నది. ధరావత్తు సొమ్మును డివిజనల్ పే మాస్టర్, దక్షిణరైల్వే, విజయవాడ వారికి తేది 31—10—66 మధ్యాహ్నము 3 గంటలోగా అందునట్లు చెల్లించవలెను.

షెడ్డు పేరు	చెల్లించవలసిన ధరావత్తు సొమ్ము	సుమారుగా నిర్వహించవలసిన బూడిదపరిమాణము క్యూబిక్ మీటర్లలో	టెండరు సుమారు ఖరీదు
తాడేపల్లి	రు. 230	4,600	రు. 4530

4) డివిజనల్ సూపరింటెండెంటు (మెకానికల్), దక్షిణరైల్వే, విజయవాడ వారికి టెండర్లను 1—11—1966 తేదీ మ. 12—00 గంటలలోగా దాఖలు చేయవలెను.

5) టెండరు ఫారములను పోస్టుద్వారా పంపుటకై పంపబడు వివియోగార్థర్లను తేదీ 25—10—1966 మ. 3 గంటల తరువాత డివిజనల్ పే మాస్టర్‌వారు అందుకొనరు. కాని స్వయముగా ఫారములు కొనదలచినవారు టెండరు ఫారము ఖ

సభ్య ప్రపంచం నుండి కమ్యూనిస్టు చైనా వెలి

పెకింగ్‌లో ఆఫ్రో-ఆసియన్ మహాసభ

ఏర్పాటుకు పెట్కు సభ్యదేశాల విముఖత

కైరో, అక్టోబరు 3 :

ఆఫ్రో-ఆసియన్ దేశాల సంఘీభావమండ్ల ఆయిదవ వార్షికోత్సవ మహాసభను వచ్చేయేడాదిలో పెకింగ్ లో ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన మొత్తం ఉద్యమంలోనే తీవ్ర సంక్షోభాన్ని సృష్టించినట్లు, పి. టి. ఐ. ప్రత్యేక విలేఖరి లాజరస్ తెలుపుతున్నాడు.

పీకింగ్—సోవియట్ సిద్ధాంతవిరోధానికి తావు కలుగకుండా ఉండేందుకు, మహాసభ మరొక చోట ఏర్పాటు చేయవలసిందిగా సంఘీభావ సంస్థకు చెందిన పలువురు సభ్యులు, సంస్థ కార్యదర్శి పట్ల తమ అసంతృప్తిని వ్యక్తపరిచారు. ఆఫ్రికన్ నేషనలిస్టు కాంగ్రెసు, జింబాబ్వే ఆఫ్రికన్ పీపుల్స్ యూనియన్, గాంబియా కాంగ్రెస్ పార్టీ, అంగోలా ప్రజా విముక్తి ఉద్యమం, ఈ పాలగు సంస్థలవారు పై విధంగా విజ్ఞప్తులు పంపారు.

ఇదిలావుండగా చైనా, జపానీలు మహా సభను యథాప్రకారము పెకింగ్‌లోనే జరపాలని కార్యదర్శి వర్గాన్ని అభ్యర్థించాయి.

మహాసభను వాయిదా వేయాలని వచ్చిన అభ్యర్థనలను గురించి చర్చించడానికి, పెక్రెటేరియట్ పని అయిన పిపారను చేయడానికి చర్చలు జరగాలని పెక్రెటేరియట్‌లో భారత ప్రతినిధి శ్రీ పి.ఎన్. హాలీయా ఒత్తిడి చేస్తున్నారు.

(ఈ సంస్థలో భారత్ ఒక్కటే అధికార ప్రతినిధిగా ఉన్నది.)

చైనా ఆక్రోశం

మహాసభను పెకింగ్‌లో జరపాలని నిన్నటి రోజు జరిగిన వార్షిక మహాసభ ఆమోదించిన తీర్మానాన్ని తిరుగ దోడే అధికారం సంస్థ పెక్రెటేరియట్‌కు లేదని చైనా మరాలు చేసింది.

ఈ సమస్యపై ఒకవేళ చర్చ జరిగిన పక్షంలో దాన్ని భగ్నంచేయడానికూడా అది ప్రయత్నిస్తున్నది.

ఆఫ్రో—ఆసియన్ అర్థికసమావేశమహాసభను తప్పనిసరి సంస్థ పెక్రెటేరియట్ తీర్మానించిన్నట్లు, ఈ తీర్మానాన్ని ప్రతిఘటించి మహాసభ రద్దయి జరగకుండా చేయడానికి అనాడు మాన పెట్టు పడిన చైనా, ఈనాడు అదే సంస్థ చేసిన తీర్మానానికి కట్టుబడి ఉండాలని పట్టు పెట్టడంలో అర్థంలేదని, పెక్రెటేరియట్ అధికారులు పేర్కొన్నారు.

పెక్రెటేరియట్ తీర్మానాలు తిరుగదోడడం గురించి మొదట చైనావారిని [illegible]

కైరో (యూఆర్ఎ) లో జరిగిన మూడవ ఆఫ్రో-ఆసియన్ మహాసభ, ఆర్థిక మహాసభను పెకింగ్‌లో జరపాలని తీర్మానించినప్పటికీ, అదాడు చైనా వ్యతిరేకించిన కారణంగా మహాసభను అల్జీరియాలో ఏర్పాటుచేయడం జరిగింది.

భారత్, రష్యాల బహిష్కరణ

మహాసభ పెకింగ్‌లో ఏర్పాటైతే, సోవియట్ యూనియన్, భారత్, మరికొన్ని ప్రముఖ ఆఫ్రో—ఆసియన్ దేశాలను బహిష్కరించడం తర్వాతని రూఢిగాతెలుస్తున్నది. మహాసభ పెకింగ్‌లో జరిగితే సంస్థ భగ్నమవుతుందని చెప్పుకుంటిసభ్యులు అనుమానిస్తున్నారు.

గాంబియా కాంగ్రెసుపార్టీ తన లేఖలో ఇలా పేర్కొన్నది :

"మా ప్రతినిధివర్గాన్ని పెకింగ్ పంపలేము. మహాసభను పెకింగ్‌లో జరిపితే అనేక ఆఫ్రికా, ఆసియా జాతీయ సంస్థలను ఇరుకున పెట్టినట్లవుతుంది. అందుచేత ఈ మహా సభను మరొక 'తటస్థ' దేశంలో ఏర్పాటు చేయడం సముచితం.

ఆఫ్రో—ఆసియన్ సంఘీభావ మహాసభను ఆఫ్రికాలో ఎక్కడైనా ఏర్పాటు చేయవచ్చునని ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెసు సూచించింది.

సోవియట్ వివాదం ఫలితంగా సంఘీభావోద్యమం కార్యకలాపాలు దాదాపు స్తంభించిపోయాయి.

గత మూడేళ్ళలో జరిగిన ప్రతి సమావేశంలోను ఈ వివాదమే ప్రధానపాత్రవహించింది. ఈ పరిస్థితి అర్థం చేసుకున్నందువలనే ఈ సారి జరుగవలసిన సంస్థ కార్యనిర్వహణమండలి సమావేశాన్ని తమదేశం ఏర్పాటు చేసుకోవడానికి టాంజానియా ఇష్టపడలేదు.

కయిరో పత్రిక విముఖత

ఆఫ్రో—ఆసియన్ దేశాల సంఘీభావ మహాసభను పెకింగ్‌లో జరిపివుక్కడంలో ఉద్యమంలో అందోళన, ఉద్రిక్తత, విరాళాలాపం జనించగలవని కయిరో పత్రిక అల్—అహ్రామ్ హెచ్చరించింది.

"మహాసభను పెకింగ్‌లో ఏర్పాటు చేస్తే, ఆఫ్రో—సోవియట్ వివాదం వరకాష్ఠ దశకు చేరుతుందని అందరికీ తెలుసు. ఉద్యమంలో పనిచేయడానికి అనేకమంది సభ్యులు వ్యతిరేకిస్తారు" అని ఈ పత్రిక వ్రాసింది.

కోసిగిన్ భారత యాత్ర

మాస్కో, అక్టోబర్ 3 : సోవియట్ ప్రధాని శ్రీ అలెక్సీ కోసిగిన్ నవంబర్ ఆఖరులో భారతదేశ అధికారపూర్వకంగా సందర్శించడానికి పంకర్పించారని అధికార్వర్గాలవారు నేడిక్కడ వెల్లడించారు.

శ్రీ కోసిగిన్ భారతదేశంలో ఏడురోజుల పాటు వుంటారు.

శ్రీ కోసిగిన్ జనవరి మాసంలో ప్రధాన మంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి అంత్యక్రియలు హాజరయ్యేందుకై న్యూఢిల్లీ వచ్చారు.

విద్యార్థుల అందోళనలు

కేంద్ర మంత్రివర్గ చర్చ

న్యూఢిల్లీ, అక్టోబరు 3 : ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి రేపు ఉదయం పోలీసు బలగాలపై వెడుతున్న సందర్భంగా, ఆ రేపటి మన సంబంధాలను అధిగమ్మిన పరిస్థితులకువే మార్గాలను గూర్చి కేంద్రమంత్రివర్గం నేటి పొద్దు ప్రారం భక్కడ జస్టిస్ మహాజన్ సమావేశం జరిపినట్లు తెలిసింది.

దేశంలోని వివిధ ప్రాంతాలలో విద్యార్థులలో క్రమశిక్షణ కొనసాగడంగూర్చి కూడ మంత్రివర్గం చర్చించింది.

ఈ సమస్యను ఎదుర్కొనేందుకు లాలు తలపెట్టిన వివిధ చర్యలను తెలియాలని మంత్రి శ్రీ జి. ఎల్. నందా వివరించినట్లు తెలుస్తోంది. విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులను, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌ను, విద్యార్థి వాయకులను సంప్రదించడం శ్రీ నందా తలపెట్టిన చర్యలలో ఒకటి.

"మూడురాష్ట్రాలలో కాంగ్రెసు పాలన అంతం కాగలదు"

హెచ్. వి. కామత్ సమ్మిక

నాగపూర్, అక్టోబరు 3 : ఈనాడు కాంగ్రెసుపార్టి శ్రీఘ్రంగా విచ్ఛిన్నమవుతోందని ప్రజాసోషలిస్టుపార్టి నాయకుడు శ్రీ హెచ్. వి. కామత్ (పార్లమెంటు సభ్యుడు) ఈనాడ ఇక్కడ అన్నారు.

వూహితమైన సంఘటన ఏదైనా జరుగుతే, త్వరలో, వచ్చే ఎన్నికలలో కాంగ్రెసుపాలన కనీసం మూడు రాష్ట్రాలలో —బిహార్, కేరళ, పశ్చిమబెంగాల్— అంతం కాగలదని విశ్వసించగలమని కూడా ఆయన అన్నారు.

ఎన్నికల ఆనవాళ్లు మైసూరు, మద్రాసు, మధ్యప్రదేశ్, గుజరాత్, అస్సాం రాష్ట్రాలలో కాంగ్రెసుపార్టి మెజారిటీ "అపాయంలో" ఉంటుందని శ్రీ కామత్ జోస్యం చెప్పారు. లోక్‌సభలోని మొత్తం 500 లకు పై స్థానాలలో కనీసం 200 స్థానాలను ప్రతిపక్షాలు గెలుచుకోగలవని చెప్పారు.

న్యూయార్క్ వస్తుమార్కెట్

న్యూయార్క్, అక్టోబరు	3
శ్రీరంధి ధర	21.30
మాగింపు ధర	21.40

ఆగ్నేయాసియాలో ఆరోగ్య కార్యక్రమాలకు 75 లక్షల డాలర్లు

ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతిపాదనలకు ఏకగ్రీవంగా ప్రాంతీయమండలి ఆమోదం

న్యూఢిల్లీ, అక్టోబరు 3 : ఆగ్నేయాసియాలో 1968 లో 75,78,000 డాలర్ల ఖర్చు కాగల కార్యక్రమాలు విస్తరించాలని ప్రపంచ ఆరోగ్యసంస్థ సిద్ధపరచిన కార్యక్రమాన్ని ఆగ్నేయాసియాకుసంబంధించిన ప్రాంతీయ సంఘం ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఈ మొత్తంలో 56,40,000 డాలర్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ నుండి, 14,19,000 డాలర్లు సమితి అభివృద్ధి కార్యక్రమం నిధుల నుండి వచ్చాయి.

ఇదేకాక సమితి బాలనిధి నుండి సహాయాలు, యంత్రాలు లభిస్తాయి.

1968 కార్యక్రమం, బడ్జెటు ప్రతిపాదనలను సంస్థ నిర్వహించే ప్రపంచ వ్యాప్త కార్యక్రమంలో చేర్చడానికి యీ సంస్థ డైరెక్టర్ జనరల్‌కు పంపుతారు.

మరుసటి సమావేశంలో భారత ఆరోగ్యశాఖ డైరెక్టర్ జనరల్ డా. కె. ఎస్. రావు ప్రసంగిస్తూ, భారత జనాభాలో 64 శాతం పిల్లలు, స్త్రీలు వున్నారని పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ కార్యక్రమాలు వీరికే నిర్దేశించవలసివుంటాయని ఆయన అన్నారు.

ఈ సమావేశంలోనే కేంద్ర ఆరోగ్యశాఖ ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి ప్రసంగిస్తూ, ప్రపంచసంస్థలు కుటుంబ నియంత్రణ, పరిశుభ్రత, బాలల సంక్షేమంవంటి కార్యక్రమాలకు అధికప్రాధాన్యత యివ్వాలని కోరారు.

పార్టీ అభ్యర్థులకు పోటీగా ప్రజాఅభ్యర్థులు

శ్రీగోరా వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 3 : పార్టీరహిత ప్రజాస్వామ్య సాధనకు తమఉద్యమంలో భాగంగా ప్రముఖ సర్వోదయ వాయకులు, గాంధేయవాది శ్రీ గోరా పార్టీరహిత ఎన్నికలకు పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా, "ప్రజా అభ్యర్థుల"ను నిలబెట్టాలని జరగాలని ప్రతిపాదన చేశారు. వచ్చే విధానాలు గోప్పలో వచ్చే ఎన్నికలలో పార్టీరహిత్యం అనే తమ కార్యక్రమాన్ని శ్రీ గోరా వివరం చేశారు.

లామిడినగరానికి విజయవాడ—2 నియోజక వర్గంనుండి "ప్రజా అభ్యర్థి"గా నిలబడుతున్నట్లు ప్రకటించారని, పార్టీలతో నిమిత్తం లేకుండా అభ్యర్థులుగా నిలవాలని తాము అభిమానిస్తున్నట్లు ఆయన తెలియజేసారు. ప్రతిఫలం గురించి మరణనడరాదని, పార్టీ అభ్యర్థులకు పోటీగా ఉద్యమం సాగించటమే లక్ష్యంగా పెట్టుకోవాలని ఆయన తెలియజేశారు.

లాంకియపార్టీలు అభ్యర్థులను ఎన్నికల బిన్నాలను నిర్వహించకుండా ఎన్నికలకనిషధరుసు నిలుపుదేయాలని ఒక రిట్ దరఖాస్తు దాఖలు చేయబోనని న్యాయాలు జరుపుతున్న సమయాన శ్రీ గోరా తెలియజేశారు.

నిర్మాణకార్యక్రమాలలో 1200 కోట్లు పొదుపు

గట్టిప్రయత్నం చేస్తే సాధ్యమేనని మంత్రి

ఖర్చు పెట్టకుండా పోలీసుమహావేశంలో చర్చ

న్యూఢిల్లీ, అక్టోబరు 3 : కేంద్రప్రభుత్వ పరిధిలో సంబంధించిన నిర్మాణ కార్యక్రమాలలో పొదుపు అనులపై నిర్ణయం చేసిన మహావేశంలో నేడు పలు అంశాలపై సుదీర్ఘ చర్చలు జరిగినవి. ఈ చర్చల ఫలితంగా ప్రతిపాదనలు చేయడానికి పలువురు మంత్రులతో ఒక సంఘాన్ని నిర్మాణం చేయబడింది.

హిందూస్థాన్ గృహనిర్మాణ సంస్థ అధ్యక్షుడు మేజర్ జనరల్ హరికిషన్‌సింగ్ అధ్యక్షతన ఈ సంఘం తయారు చేసిన ప్రతిపాదనలు తొలిగా రేపటి సమావేశంలో చర్చిస్తారు. రేపటి సమావేశంలో నిర్మాణ శైలి లేదా, పనులాలలోని ఒక స్థాయి నిర్మాణం విషయంలో ఒక నిర్ణయం జరుగుతుంది.

కూలీర్లు, పరికరాలు, నిర్మాణ సామగ్రి లభ్యత అనుభవాన్ని వినియోగించి నిర్మాణ కార్యక్రమాలలో పొదుపు చేయాలని నేటి సమావేశాన్ని ప్రారంభిస్తూ కేంద్ర మంత్రి శ్రీ మొరార్‌జీ దేశాయ్ అన్నారు.

ప్రణాళిక మొత్తంలో 40 శాతం అంటే 6500 కోట్లు నిర్మాణాలకై ఖర్చు చేస్తారని, ఈ మొత్తంలో కనీసం 20 శాతం అయినా పొదుపు చేయగలిగితే ఎంతో మేలు జరుగుతుందని ఆయన చెబుతూ, సిమెంటు తోడ్పాటును ఉపయోగించుకుంటే 600 నుండి 1200 కోట్ల రూపాయలవరకు పొదుపు చేయవచ్చునని అన్నారు.

ఆంధ్ర రైతుకు "కృషి పండిత్" అవార్డు

న్యూఢిల్లీ, అక్టోబరు 1:1965—66 సంవత్సరం ఖరీఫ్ పంటకాలానికి కేంద్ర ఆహార, వ్యవసాయ, సమాజాభివృద్ధి మంత్రిత్వ శాఖకు చెందిన పశుసంవర్ధన విభాగం డైరెక్టర్ కార్యాలయం నిర్వహించిన ద్వితీయ అఖిలభారత స్థాయి పంటల పోటీలో ఆంధ్రరాష్ట్ర శ్రీ ఎం. గంగన్న (మిర్యాలగూడ, కర్నూలుజిల్లా) ఎకరానికి 3834.87 కిలోగ్రాముల అత్యధిక పంటను పండించినందుకు ప్రథమబహుమతి పొందినట్లు ప్రకటించారు. ఆయనకు 'కృషి పండిత్' అవార్డు ఇస్తారు.

మహారాష్ట్రకు శ్రీ సేనకరావు రనిరావ్‌నకరకు 2285.83 కిలోల పండించినందుకు ద్వితీయబహుమతి, గుజరాత్‌కు శ్రీ భటుభాయ్ నాథాయ్ నకరకు 2151.73 కిలోల పండించినందుకు తృతీయ బహుమతి లభించినవి.

ప్రథమబహుమతి పొందిన శ్రీ గంగన్న 18775 రూపాయల నిలువగల ట్రాక్టరు, పవర్, కాబిల్స్ రూపంలో సుప్రభ్యాయ్యా అవార్డు ఇస్తారు. ద్వితీయబహుమతి 3 వేల, తృతీయబహుమతి 2 వేల రూపాయలు ఇస్తారు.

పెకింగ్ సభనుండి రష్యాప్రతినిధి వాకౌట్

సోవియట్‌పై లిన్‌పియావో విమర్శలకు నిరసన

పెకింగ్, అక్టోబర్ 3 : విదేశాంగ మంత్రి సోవియట్ కమ్యూనిస్టుపార్టి, అమెరికాతో చేతులు కలిపినని చైనీస్ రక్షణమంత్రి లిన్‌పియావో విమర్శించిన కారణంగా, చైనా వార్షిక దినోత్సవ సభనుండి సోవియట్ రష్యా ప్రతినిధి వాకౌట్ చేశారు.

లిన్‌పియావో తన ప్రసంగంలో ఇలా అన్నారు : "అమెరికాబాయికత్వానగల సామ్రాజ్యవాదం, సోవియట్ కమ్యూనిస్టుపార్టి బాయికత్వానగల ఆధునిక రివిజనిజం కుమ్మక్కయి, అమెరికా దురాక్రమణకు వ్యతిరేకంగా విరుత్వం ప్రజలు జరుపుతున్న జాతీయ విప్లవ యుద్ధ జ్వాలపై నీళ్లు చల్లాలన్న దురుద్దేశంతో శాంతి సంభాషణల ఏర్పాటుకు కుట్ర పన్నుతున్నవి".

సోవియట్ బాయకులు అధునిక రివిజనిజానికి బాయకత్వం వహిస్తున్నారని లిన్‌పియావో వింధించగానే సోవియట్ రష్యా ప్రతినిధి నిరసనగా సభనుండి వెళ్లిపోయారు.

17వ వారి కోత్సవం సందర్భంగా ఏర్పాటు చేయబడిన బహిరంగ సభలో 20 లక్షల మంది పాల్గొన్నారు.

పాకిస్తాన్‌లో భారీఎత్తున ఆహారధాన్యాల దిగుమతులు

అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ వివరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 1: ఆహార సమస్య పరిష్కారానికి పాకిస్తాన్ భారీఎత్తున తిండి గింజలను దిగుమతి చేసుకొన్నదని అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నిన్న రేడియో ప్రసంగంలో పేర్కొన్నారు.

వాటిలో లక్షల టన్నుల ఆహార ధాన్యాలను ఇప్పుడు అమెరికా మాయిస్తోన్న పాక్ మధ్యగా లాగిస్తున్నదన్నారు.

వర్షాను పాకిస్తాన్‌లో రెండు రకాల ధాన్యం ధర పెరుగుదల విషయం ప్రస్తావించి రైతుకు గిట్టుబాటుధర చేకూరడానికి ఉద్దేశించినవన్నారు.

దర్భాంగాలో పోలీసుకాల్పులు

విద్యార్థుల దౌర్జన్యం సందర్భంగా

పాట్నా, అక్టోబర్ 3 : దర్భాంగాలోని పైలాలలో చేసి అల్లరిలో నిరసన విద్యార్థి ఉద్యమాన్ని చెలరగొట్టి ప్రయత్నించి అల్లర్ల లక్షణాలకై పోలీసులు నేటి పొద్దు కాల్పులు జరిపారని అధికార వర్గాలవారు తెలుపుతున్నారు.

విద్యార్థులు దర్భాంగా, మోరిసెంటర్ లోని బజారులలో పాఠశాలలను వెళ్లి, ఆ తరువాత పూర్తిగా జిల్లా మేజిస్ట్రేటు లగ్గరికి వెళ్లారు. సెప్టెంబరు 30వ తేదీన సబ్‌డివిజనల్ పోలీసు కార్యాలయంలో మరణించిన విద్యార్థి కుటుంబానికి పరిహారం అప్పగించాలని కోరారు. ఆ తన్ని బంధువులకు అప్పగించడం జరిగిందని మేజిస్ట్రేట్ తెలియజేశారు.

అంత విద్యార్థులు కోపోద్రిక్తులై దుండగులకు దిగారు. పోలా సైదాగంలో విధి విద్యార్థులతో ఉప్పుపోలీసుదళంపై వారు దాడి చేయగా పోలీసులు అల్లర్ల లక్షణకై 5 రౌండ్లను కాల్పులు తెలుస్తున్నది.

రెడ్‌గార్డ్‌లకు కార్మికుల కుఘర్షణ

100 మందికి పైగా మృతి

హాంకాంగ్, అక్టోబరు 3 : హునన్ రాష్ట్రంలోని కార్మిక శిబిరంలో గతవారం రెడ్ గార్డ్‌లకు కార్మికులకు జరిగిన సంఘర్షణ సందర్భంగా 100 మందికిపైగా మరణించినట్లు చైనాకుండి వచ్చిన యాత్రికులు నేడు తెలియజేశారు.

రెడ్‌గార్డ్‌ల చెప్పబడిన కార్మికులు విరుచుకపడ, ఉద్రిక్తత పెరిగి ఎదురుదెబ్బ తగిలింది. ఆ తరువాత పరిస్థితిని అదుపులోకి తేవటానికి సాయుధ బలాలను వినియోగించారట.

టునిస్, అక్టోబర్ 3 : టునిస్ రెడ్ ఆర్మ్ రెబెల్లిక్‌లో టునీషియా నేడు దవ్యత్ సంబంధాలు త్రెంచుకున్నది.

• అతి చేగంగా ఆరిపోతుంది.
• అత్యధిక ఆకర్షణకు మరియాద శక్తి
• మన్నికకు గ్యారంటీ
• 86 ఆకర్షణీయ రంగులలో లభ్యం.
• జలాపరిధోపయోగపడుతుంది
పెయింట్

L.P.E. Alwye, A. 342 TG.

సౌందర్యమైన కురులు

రీటా
సులభంగా, అందంగా జుట్టును సంరక్షించండి

ఒకరి శిరోజ సౌందర్యంచూచి మురిసకండి ఒక పింతమాత్రం అరువుతీసుకోవలసిన అవసరం లేదు. రీటా వాడి మీ కురుల సౌభాగ్యాన్ని వృద్ధి చేసుకోండి.

ఏబీ తంపెసి, మద్రాసు !



R-20 TG





సినిజర్సు పోటీలో ఆహ్వానం—'కళ్లు చూచి తారల పేర్లు చెప్పండి'

① ② ③

①	
②	
③	
④	
⑤	
⑥	
⑦	
⑧	
⑨	
⑩	

మీరు చేయవలసింది :

ఈ అడ్వర్టయిజ్‌మెంట్‌లోవున్న పది జతల కళ్లు ఓ పదిమంది మీ అభిమాన సినీ తారలవి. ప్రక్కనున్న ఖాళీ గళ్లల్లో 'నం.1' ఫొటోలో ఉన్న కళ్లు ఏ తారవని మీకు తోస్తే ఆ పేరు వ్రాయండి. అలాగే 'నం.2' ఫొటోలో వున్న కళ్లు ఏ తారవని తోస్తే ఆ పేరు వ్రాయండి. ఈ విధంగా 'నం.1' నుండి 'నం.10' వరకు కళ్లుచూచి గళ్లన్ని పూర్తి చేయండి. మీకు కష్టం లేకుండా ఓనలభైమంది మీ అభిమాన తారల పేర్లను జతపర్చాము. ఈ పది జతల కళ్లూ జాబితాలో ఉన్న సినితారలలో ఓ పదిమందికి చెందినవి. దయచేసి తారల పేర్లు, మీపూర్తి పేరు చిరునామా సిరాతో ఇంగ్లీషులో పెద్దకి రాలలో స్పష్టంగా వ్రాసి మీరే పంపండి.

సినితారల పేర్లు

కమలహాసన్ . శశికపూర్ . రమణ . అజిత్రా . మనోహర్ . మాలతి . లక్ష్మీప్రభ . సౌందర్యం . అజిత . రాజేంద్రకుమార్ . ప్రేమనజీర్ . కన్నడ . మనోజ్‌కుమార్ . సత్యనారాయణ . ఆశా . విజయశ్రీ . మీనా . మాలిని . శివాజీ . కె. పి. ఎస్. జోహార్ . తిరుపతిస్వామి . ఆంధ్రశ్రీ . ముక్తి . శ్రీధర్ . జమున . శోభన . నగేష్ . మమ్మూట్టి . శ్రీకాంత్ . మంజుల . ఎ. కిరణ్ . బాగేష్ . ఎ.ఎస్.ఎమ్. లాల్ . కె. బాలాజీ . రవిచంద్రన్ . ఎల్ విజయలక్ష్మి . పద్మశ్రీ నగేష్ . పద్మకుమార్ . కె.ఆర్. విజయ . అమితాభ్ . కాంచన . లక్ష్మీ . పద్మిని . జయలలిత

పూర్తి చేసిన మీ ఎంట్రీ పాలంలో పది సరిగ్గా వెట్టుండితే సినిజర్సు బాలీ పెట్టెలను పదింటిని జతపర్చి పంపవలసిన.

మీ జవాబులను వీలైనా తెల్లకాగితంమీద వివరాలన్నీ పూర్తిగా సిరాతో స్పష్టంగా పెద్దక్షరాలతో వ్రాసి పంపవచ్చును. మీ జవాబులతో యీ అడ్వర్టయిజ్‌మెంట్ కవరుగాని లేక బాలీ ఎంట్రీ పాకములుగాని జతపర్చి మరీ పంపండి.

ఎంట్రీ ఫారాలు, నియమ నిబంధనల వివరాలు సిగరెట్ పాకెట్లల్లో లభిస్తాయి.

మీ ఎంట్రీలను యీ దిగువ చిరునామాకు పంపండి : సినిజర్సు పోటీ 'కళ్లు చూచి తారల పేర్లు చెప్పండి', టొబాకో బాక్స్, 5 చౌరంగీ, కలకత్తా-13



దీన్ని నిర్వహిస్తున్నది : సినిజర్సు లిమిటెడ్ కలకత్తాలోని ఇండియన్ టొబాకో కంపెనీ లిమిటెడ్ రిమిటెడ్, 37 చౌరంగీ, కలకత్తా-13

గంటల పంచాంగం

శ్రీవికారినామ సం. భాద్రపద బ. పంచమి : 1966 సం. అక్టోబరు 5 బుధవారం బుధ: పంచమి ఉ. 6.58, లో పా: తి. 5.5, వర్జ్యం: ప. 8.38 మొ 10.19 వరకు. రా. 10.51 మొ 12.30 వరకు.

1966 సం. అక్టోబరు 6 గురువారం గురు. షష్ఠి: ఉ.7.20, మృగశిర: సా.5.48, వర్జ్యం: రా. 2.14 మొ 3.50 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరుకేయని యొపరించిన
జరవర యప్రియము తన మనంబునకగు దా
కొరులకు పని సేయుటకునికి
కలాయణము పరమ ధర్మ పథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీవికారినామ సం. భాద్రపద బ. పంచమి : బుధవారం

కొత్త రైలు మార్గాలు: కొన్ని సూచనలు

—:o:—

సికింద్రాబాద్ కేంద్రంగా కొత్త రైల్వే మండలం ఏర్పడిన సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి ఆంధ్రప్రదేశ్ లో కొత్త రైలుమార్గాల ఆవశ్యకతను గూర్చి కొన్ని సూచనలు చేశారు. ముఖ్యమంత్రి ముఖ్యంగా ఒంగోలు — నాగార్జునసాగర్ — హైదరాబాదు రైలు మార్గాన్ని గురించి ప్రస్తావించారు. ఈ రైలు మార్గం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికే గాక దేశం యొక్క అవసరాలకు కూడా అత్యంతము ఆవశ్యకం. అయితే ఇంతకన్నా కూడా వెంటనే అవసరమైన ఒక కొత్త రైలు మార్గాన్ని నిర్మించవలసిన అవసరం వుంది. ఇది తక్కువ ఖర్చుతో జరిగే పని; ముఖ్యము.

ఈ కొత్త రైలు మార్గాన్ని విజయవాడ నుంచి హైదరాబాదుకు దగ్గర దారిని నిర్మించవలసి వుంటుంది. దీన్ని నిర్మించవలయును అని చెప్పడానికి అనేక కారణాలు వున్నాయి. విజయవాడ మీదుగా హైదరాబాదుకు ప్రయాణం చేసే జనం అధికం. ఇప్పుడు ఈ మార్గం కొంత దీర్ఘమైనదై; ఎక్కువ కాలాన్ని ప్రయాణంలో హరిస్తున్నది. రద్దీ విషయం చెప్పనవసరం లేదు దారిలో జనసమర్థంగల ప్రాంతం తక్కువ ముఖ్యమైన ప్రాంతాలను ఈ వున్న రైలు మార్గం కలపడం లేదు కొన్ని జిల్లాలకు జిల్లాలు రైలు మార్గం సౌకర్యం లేక అలమటిస్తున్నాయి ఇప్పుడు విజయవాడ నుంచి దగ్గర దారిని హైదరాబాదుకు గనుక ఒక కొత్త రైలు మార్గాన్ని వేసినట్లయితే ఈ లోపం సర్దుబాటు కావడమే గాక ఎంతో వున్నతమైన ప్రయోజనం చేకూరుతుంది. అయితే ప్రణాళికలలో కొత్త రైలు మార్గాలకు పెట్టుకొన్న సూత్రాలు ఇప్పటి పద్ధతి చప్పుగా దాన్ - అసిలధికారులైనవారు వాదించవచ్చు కాని ఆ వాదం చెల్లదు కొత్త రైలు మార్గాల నిర్మాణానికి ఒక్క పరిశ్రమలు మొదలయినవే ముఖ్యం కాదు మామూలు ప్రజల సౌకర్యం విషయం కూడా అలోచించాలి ప్రణాళికలో ఈ రకమైన ఆలోచన జరగని కారణం చేతనే, రైల్వేల అభివృద్ధి క్రింద ఎంత డబ్బు ఖర్చుపెట్టినా, అది జనం కళ్ళకు కన్పించడం లేదు మన ప్రణాళికా పద్ధతిలో వున్న లోపం ఇది ఆ ప్పుడు ఈ సూచించిన రైలు మార్గాన్ని నిర్మించడానికి పూనుకుంటే, ఈ లోపం కొంతవరకు తీరుతుంది

జరిగిన మూడు ప్రణాళికలలోను ఆంధ్రప్రదేశ్ లో కొత్త రైలు మార్గాలు ఏమి నిర్మాణం కాలేదు. అందువల్ల రాష్ట్రం అనేక రకాలైన ఇబ్బందులకు గురవుతున్నది పూర్వం వున్న చిన్న మార్గాలను పెద్ద మార్గాలు చేయడం, జంట మార్గాలు నిర్మించడం మొదలయిన వాని వలన "రైల్వే మైలేజ్" పెరగ లేదు సరికదా, ఒక విధంగా కొత్త ప్రతిబంధకాలు ఏర్పడ్డాయి ఇప్పుడు వున్న స్టేషనీలను వృద్ధిపరచుతూ పెంచడం మొదలైన పనులు కన్నా కొత్త మార్గాలను నిర్మించడానికి పూనిక వహించినట్లయితే, దేశం ఇప్పటికన్నా అభివృద్ధి చెంది వుండేది ఎందుచేతనంటే, రవాణా సౌకర్యాలు విస్తరించని, అధికం కాని, అభివృద్ధి నిజానికి అభివృద్ధి కాదు రాష్ట్రంలోనేమి దేశంలోనేమి సరుకు రవాణా అధికం కావాలన్నా, జనప్రయాణాలు అధికం కావాలన్నా, ఒక ప్రదేశము, మరొక ప్రదేశమువారి యాత్రా సౌకర్యాలవలన సన్నిహితమై, అభివృద్ధి ప్రగతికి సంబంధించిన నాగరికత అవతరించాలన్నా ఇది చాలా ముఖ్యం. అంతేగాక కొత్త రైలు మార్గాల నిర్మాణం విషయంలో దేశంలో కొంత అభివృద్ధి చెందిన వున్న రాష్ట్రాల వట్ల మోపబడుతూ వున్న శ్రద్ధ, ఆసక్తి, నిజంగా వెనుకబడి వుండి, కొంచెం చేయూతనిస్తే దివ్యమైన అభివృద్ధిని సాధించగల రాష్ట్రాలపట్లమోపబడటం లేదు.

ఆంధ్రప్రదేశ్ సంగతే తీసుకు చూస్తే ఇప్పటి ఈ రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధి చెందక పోవడానికి, ఇక సాధించిన అభివృద్ధి కూడా ఎగుడుదిగుళ్ళుగా వుంటూ వుండటానికి రైల్వే సౌకర్యాలు తగినట్లు లేకపోవడమే కారణం అని చెప్పవలసి వుంటుంది.

ఎగుడు దిగుడు అభివృద్ధి వల్ల ఏర్పడే సమస్యలు అనంతంగా వుంటూ వుంటాయి రాష్ట్రంలో మన మెడల దురభిమానం, దేశంలో రాష్ట్ర దురభిమానం—వీటితో పుట్టిన ఒక విధమైన నైరాశ్యం—ఇవి అన్నీ కలసి దేశంలో భావ సంబంధమైన ఐకమత్యం ఏర్పడటానికి అవరోధాలుగా ఏర్పడిపోతూ వుంటాయి వీటిని తొలగ బెట్టుకొనని పక్షంలో మనం ఎంత అభివృద్ధిని సాధించినా, అది అవ్యవస్థగా, అరాచకంగా వుండిపోతుంది. మనం ఎంత అభివృద్ధిని సాధించామన్నది ఇప్పుడు ప్రశ్న కాదు ఆ సాధించిన అభివృద్ధి ఎంతవరకు సమస్థితిలో వుంది, ప్రయోజనకారిగా పరిణమిస్తున్నది అన్నదే ఇప్పుడు ప్రధానమైన విషయం ఇది రవాణా సౌకర్యాల అభివృద్ధిమీద, ముఖ్యంగా రైల్వే సౌకర్యాల అభివృద్ధిమీద ఆధారపడివుంది. ఈ అవసరం ఆంధ్రప్రదేశ్ లోవున్నట్లు మరి ఇంకో చోట లేదు అందుకే రైల్వే వారు, తక్కిన విషయాలసంగతి ఎట్లా వున్నా, ముందు విజయవాడ—హైదరాబాదుల మధ్య కొత్తరైలు మార్గాన్ని గురించి, ఒంగోలు—నాగార్జునసాగర్—హైదరాబాదు రైలుమార్గాన్ని గురించి గట్టిగా ఆలోచన చేయవలసివుంటుంది అంతేగాక విజయవాడ—హైదరాబాదుల మధ్య ఇప్పుడు వున్న రైలు మార్గంమీద సరాసరి బళ్ళను కొన్నింటిని నడిపే విషయం కూడా ఆలోచించాలి దూర ప్రయాణపు బళ్ళు ఎట్లాగూ వుంటాయి. కాని అందువల్ల రైలు ప్రయాణంలో రద్దీ తగ్గడం లేదు కాబట్టే విజయవాడ హైదరాబాదులమధ్య ఎక్కువ బళ్ళను ముఖ్యంగా సరాసరి బళ్ళను నడపవలసిన అవసరం ఏర్పడుతున్నది సాధ్యమయితే డీజిల్ బళ్ళను నడిపించవచ్చు. ఇప్పుడు హైదరాబాదు నుంచి వరంగల్లువరకు ఇటువంటి బళ్ళను ఎట్లాగూ నడుపుతున్నారు. ఆ సౌకర్యాన్ని విజయవాడ దాకా పొడిగించడం వల్ల నష్టం ఏమి లేదు అందుకే డీజిల్ ఇంజన్ బళ్ళను అధికం కూడా చేయవచ్చు. ఈ విషయాన్ని సూతన రైల్వే మండలం అధికారులు, తక్కినవారు ఇప్పటి చేసిన సూచనలతో పాటు ఆలోచించవలసి వుంది. ఈ పేర్కొన్న విషయాలు, ఆంధ్రప్రదేశ్ యొక్క ప్రస్తుతపు అవసరాలు.

కాంగ్రెస్ లక్షిస్తున్న రష్యా పద్ధతి సోషలిజం

ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ మహాసభలో శ్రీ భాయిలాల్ పటేల్ నిశిత విమర్శ

(స్వకీయ విలేఖరి) శ్రీకాకుళం, అక్టోబరు 3 :

కాంగ్రెసు పార్టీ నాయకత్వాన, శ్రీ జవహర్ లాల్ నెహ్రూ అశించిన విధంగా భారత దేశంలో రష్యన్ పద్ధతి సోషలిజం స్థాపనకు జరిగే ప్రయత్నాలను ఎదిరించవలసిన దేశంలో ప్రజాస్వామ్యం అనేది నామమాత్రం కాగల ప్రమాదం ఏర్పడగలదని గుజరాత్ స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ భాయిలాల్ పటేల్ ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ నాల్గవ వార్షిక మహాసభలో ప్రసంగిస్తూ హెచ్చరించారు

శ్రీ భాయిలాల్ పటేల్ తన ప్రసంగంలో మరి అన్నారు :

"భారత దేశానికు రాజకీయ స్వాతంత్ర్యం తోపాటు ఆర్థిక స్వాతంత్ర్యంకూడా వస్తుందని భావించాం. అనుకున్న దొకటి జరిగినది వేరొకటి. వాక్స్వాతంత్ర్యం వుందిగాని అభ్యర్థుల పరిస్థితుల పేరిట అది బలహీనపడింది. మత సంస్థలు దిగజారి పోతున్నాయి. కారణం? వాటికి వచ్చే విరాళాలు యితర రాబడులపైన పన్ను విధించుట మూలంగా వాటిపై అధికారులకు చలాయించుట మూలంగా వాటి మనుగడే కుంటు పడుతున్నది. కంట్రోళ్ళు, పర్మిట్లు, లైసెన్సులు, కోటాపద్ధతుల వలన మోసాలకవకాశములు ప్రాప్తమైపోతున్నాయి. ఇక సహకార సంఘంలో కంట్రోళ్ళు మూలంగా "కోఆపరేటివ్ హిట్లర్లు" తయారవుతున్నారు. రాజకీయాల్లో వారితో యేకీభవించిన వారికే ఎరువుల కోటాలు, అప్పులు యివ్వబడుతున్నాయి. 19 సం:ల కాంగ్రెసు పరిపాలనలో ఈ అవకతవకలు కలుగడానికి కారకులెవరు ? 1928 సం:లో జవహర్ లాల్ నెహ్రూ రష్యా వెళ్ళిన నాటినుండి యీ అవకతవకలు ప్రారంభమైనాయి. అప్పట్లో అతని రష్యా యాత్రవలన రష్యన్ సోషలిజం పైన నెహ్రూ వందితుని మనస్సు లగ్నమైంది. 1936 సం:లో లక్నోలో జరిగిన కాంగ్రెసు మహాసభ అధ్యక్ష పీఠంనుండి జవహర్ లాల్ సోషలిజం గూర్చి వారి అభిప్రాయాలు వెలిబుచ్చారు. ఆ నాడు హోజర్వైన కాంగ్రెసు కార్యవర్గి సభ్యులు, పెద్దలు ఆశ్చర్య చకితులయ్యారు. కాంగ్రెసు కార్యవర్గంలోని 7 గురు సభ్యులు తమ రాజీనామాలు అందజేశారు. ఆ సంఘటన జవహర్ పండితుని కదిలించింది. వెనుకడుగు వేయకలప్పించారు. ఆఖరుకు శ్రీ మహాత్మాగాంధి పలహారుసరించి అవిరామైన సోషలిజాన్ని ప్రవేశ పెట్టనని మాటయిచ్చి సందుననే వారి రాజీనామాలను ఉపసంహరించుకోవడం జరిగింది.

"జవహర్ లాల్ నెహ్రూ దైవంతిని పరిపాలన విధానాన్ని, కార్యక్రమాన్ని వుంచితే మన దేశపరిస్థితులకు, సాంప్రదాయాలకు అనుగుణ్యముగా సోషలిజాన్ని మారుస్తాడని పూజ్య బాపూజీ కూడ భావించారు. ఆ కారణముననే బ్రిటిషు ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపబడుతూవున్న లని తీవ్ర పరిస్థితులలో కూడా జవహర్ లాల్‌ను జాతీయ కాంగ్రెసుకు అధ్యక్షునిగా జేసి తన రాజకీయ వారసుడని కూడా ప్రకటించారు. చేతే బలపత్రరహిత సోషలిస్టు పార్టీ స్థాపనకు జవహర్ ప్రయత్నించడని కూడ భావించారు. ఆఖరుకు పీటర్సుబర్గ్ ప్రభావం, పద్మవసానం మూలంగా జవహర్ లాల్ నెహ్రూ భారతదేశానికి మొదటి ప్రధానమంత్రి కాగలిగారు. జవహర్ లాల్ నెహ్రూ తన అధికారాన్ని, నాయకత్వాన్ని వినియోగించి రష్యన్ పద్ధతిలో సోషలిజం ప్రవేశపెడతాడని గాంధిజీ ఎన్నడూ వూహించలేదు.

"భారతదేశ రాజ్యాంగపట్టు నిర్మాణ విధానాలో జవహర్‌లాల్‌కు అంతగా ప్రమేయం లేదు. ఉన్నట్లయితే సామాన్య ప్రజలకు ప్రాథమికహక్కులు చాలా పరిమితం చేసేందుకు పట్టుబట్టేవారు. 1950 సం. రం జనవరి 26 వ తేదీని రాజ్యాంగపట్టం అమోదించబడి అమలులోకి వచ్చింది. ఇంతలోనే నెహ్రూ పండితుడు తన మంత్రిమండలి మీటింగులో రాజ్యాంగ పట్టం 31 వ క్లాజును సోషలిజంకు అనుగుణ్యంగా మార్చాలని వక్తపరచారు. వల్లభాయ్ పటేల్ జవహరు వలపోసు వృతికేకేంచారు. తనకు నిండెపోటు వచ్చికూడ శక్యచేయక పటేలు తన జీవితాంతం దీనిని తొలిరించారు. చివరకు హక్కులజరుగకుండా వాయిదాపడినది. వల్లభాయ్ పటేలు వారన యేమంటే—స్వాతంత్ర్య సమరంలో వేలాది, లక్షలాది ప్రజలు త్యాగం చేశారు. స్వాతంత్ర్యాన్ని సాధించారు. వ్యక్తిగత ఆస్తులకు సంబంధించినంతవరకు రక్షణ కల్పిస్తామని 1931 సం. లో కాంగ్రెస్ మహాసభ తీర్మానించింది. ఈ పవిత్రమైన వాగ్దానం నిలబెట్టుటకు దీనిని తొలిదిస్తున్నాడు. వల్లభాయ్‌జీ1950 సం. రం డిసెంబరు 15 వ తేదీన కన్నుమూశారు. అంటే—జవహర్‌లాల్ నెహ్రూ ఈ అరకాన్ని తీసుకుని రాజ్యాంగపట్టం 31 వ క్లాజును మార్చు చేయించారు. రాజ్యాంగపట్టంలో ప్రజలకు హక్కుల ప్రాథమిక హక్కులు యేట్లో కొట్టుకు పోయాయి. రాజ్యాంగపట్టంలోని క్లాజులను మార్చుటకు అదే ప్రథమం. ఒక సారా, రెండుసార్లా.అప్పుడే19సార్లు రాజ్యాంగ చట్టం సవరించబడింది. ఆఖరుకు జవహరు లాల్‌తన అవసరదశ ఆఖరుక్షణాలలో కొద్దిగా భూమిపుట్టు రైతుకు కూడ భూమిపైనున్న అధికారమును, హక్కును త్రుంచివేస్తూ సవరణ తేబడి స్వాము కాబడింది.

ఈ తతంగం అంతా ఎందుకు జరిగింది ? ప్రభుత్వ చేతిలో ఉత్పత్తిసాధనాలయినట్టు ఉండాలని నెహ్రూ తలంపు, ప్రభుత్వం అంటే కాంగ్రెసు ప్రభుత్వం, ఒక విరంకుశప్రభుత్వం. కాంగ్రెసు పార్టీ, కాంగ్రెసు వాయకుల మంత్రుల ఆదేశాలను పాటిస్తూ ఉంటుంది. దాని లక్ష్యం శాశ్వతంగా అధికారమును, పదవులను తమ గుప్పిటలోపెట్టుకోవడమే. అందుకే 1959 డిసెంబరులో రాజ్య సభలో నెహ్రూ కాంగ్రెసు, కమ్యూనిస్టుల ఆర్థిక విధానాలు, ఆదర్శాలు ఒక్కటేనని వక్కాణించారు. అయితే లేదా కాంగ్రెసుది జాతీయ దృక్పథం. కమ్యూనిస్టుది అంతర్జాతీయ దృక్పథం అన్నారు.

ఉత్పత్తికి ముఖ్యసాధనాలు భూమి, గనుల పరిశ్రమలు. అందుకే జవహర్‌లాల్ వివిధ రాష్ట్రాలలో సహకార సేద్యము, భూమి పరిమితి నిబంధనలు వుండాలని బిల్లులను ప్రతిపాదింపజేశారు. సహకార సేద్యం యిచ్చా పూర్వకంగా నెలకొల్పబడుతుందని చెప్పినా నిజానిజత్తుడులు కలుగజేసి భూమి తీసుకోబడుతున్నది. అందుకేనా రాజ్యాంగ చట్టం 19వ సవరణ జరిపించినది. రైతుకు భూమిపైగల "స్వామ్యము"పాక్కు రద్దు చేయబడినది. అవధి కాంగ్రెసు సామ్యవాద సామాజిక పరిస్థితి నెలకొల్పుటకుగాను,తీర్మానించింది. అప్పుడు జవహరు చేతి కీలుబొమ్మ అవునంటే అవును, కాదంటే కాదు అనే శ్రీ ఢేబర్‌ను కాంగ్రెసు అధ్యక్షుని చేశారు. ఆ మరునటి సంవత్సరం పూణేలో జరిగిన అఖిల భారత కాంగ్రెసు మహాసభలో శ్రీ ఢేబరు సోషలిజం గూర్చి, దాని ఆశయ విధ్ధి గూర్చి పునశ్చరణ చేశారు. నాగపూరు కాంగ్రెసు మహాసభలో సహకార సేద్యం గూర్చి తీర్మానం అమోదించబడింది. భావ వగర కాంగ్రెసులో ఈ సహకార సేద్య తీర్మానం పునశ్చరణ గావింప బడుటయే కాదు— 1962 ఎన్నికల కోసం మరి మరి వాక్కి వక్కాణించబడినది.

నాగపూరు కాంగ్రెసును గట్టిగా ఎదిరించక పోతే లాభం లేదని ప్రజా హక్కుల పవిత్రతను కాపాడుటకే లక్షణ కల్పించుటకే ముఖ్యంగా రైతుకు భూమిపైగల హక్కును భక్షించే సహకార సేద్యం అనే మహా మహ్య మీదనే స్వతంత్ర పార్టీ ఉద్భవించి 1962 సంవత్సరం ఎన్నికలలో పోటీ చేసింది. సహకార సేద్యం అనే ఉచ్చులోనుండి రైతుల కంటానికి బిగిరుకుండా ఉండాలనే దృక్పథంతో కాంగ్రెసును ఎన్నికలలో ఎదిరించింది. కాని జయం చాలా పరిమితంగానే పొందిన గలిగిన.

భువనేశ్వర్ మహాసభలో కాంగ్రెసు తమ పద్ధతులను మార్చుకుంది. పేర్కొనదగిన కొత్త విధానములను చేపట్టింది. జయపూర్ మహా సభలో కేంద్ర ప్రభుత్వానికి వ్యవసాయ సమిషుట్లు చేసే పరిశ్రమలను పెంచుకోవడం గాని, వెంకొల్పడంగాని చేయాలన్న ఆదేశాన్ని అందజేసింది. అప్పుడే భారతదేశపు ప్రజలు స్వేచ్ఛను కోల్పోయి నిస్సహాయులయ్యారు. ఆయోధ్యలు పరిస్థితిలోనున్న తరుణమున స్వతంత్రపార్టీ పూజ్య రాజాజీ నాయకత్వమున దేశప్రజలలో నవచైతన్యము రేకెత్తించి ధైర్యాన్ని పుంజుకొనునట్లుజేసి ఎన్నికల మార్గాలలో గాంధేయ సిద్ధాంతాల ప్రతిపదికపై ప్రజలలో లోపించిన ధైర్యస్థైర్యములను, నైతికశక్తిని పునరుజ్జీవింపజేసి ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించి కర్తవ్యశూరులుగా జేయుటకు పూనుకున్నది."

శ్రీ మనానీ విమర్శ

స్వతంత్రపార్టీ కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. మసానీ సభలో ప్రసంగిస్తూ దైవదీన పరిపాలనా వ్యవహారాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న తప్పులను విమర్శించారు. బియ్యం మొదలు ప్రతి నిత్య జీవితావసర వస్తువుకు ప్రభుత్వం ఎత్తికట్టి వెళ్లి అభ్యర్థిస్తే కాని లభించని పరిస్థితులు దేశంలో ఏర్పడడం సిగ్గుగా ప్రజల దీనదృష్టమనే చెప్పాలని వారు, కైసెన్సులు పర్మిట్లు కోటాలతో కేంద్రీకృత ఆర్థిక విధానాలను అనుసరించడంవల్ల ప్రభుత్వంలో అవినీతి — ఆశ్రితపక్షపాతం నిజాయితీ లోపం అనేవి ఏర్పడినవని వివరించారు. పంచాయతీరాజ్యం ప్రభుత్వం కంట్రోలు చేసే సహకార సంస్థలు దేశ సాంఘిక రాజకీయ వ్యవస్థను చిన్నాభిన్నం చేసినదని కూడా అన్నారు.

అమెరికా రాజ్యాంగం అమలులోకి వచ్చిన 200 సంవత్సరాలలో కొన్ని రాజ్యాంగ సవరణలు మాత్రమే అదేశంలో జరిగినా, భారత రాజ్యాంగానికి 15 సంవత్సరాల కాంగ్రెసు పాలనలోను 19 సవరణలు జరిగాయని అన్నారు. అంతేకాదు. భూమి శిస్తుల చట్టాన్ని గురించి సుప్రీంకోర్టు చెప్పిన తీర్పులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి ఉండలేదన్నారు. చివరకు 17 రాజ్యాంగ సవరణద్వారా భూమిని జాతీయకరణకు కూడా కాంగ్రెసు ప్రభుత్వం తగిన అధికారం పొందిందని,ఈ విషయంలో రైతులను ముందుగా మేల్కొని తమ హక్కులను సంరక్షించుకోవాలని శ్రీ మసానీ హెచ్చరించారు. ఇక ధాన్యం వ్యాపారానికి 100 కోట్ల పెట్టుబడితో ప్రభుత్వమే స్వీకరించి అపోహపన్నిన అవకతవకలతో విఫలమై నడవని, ప్రజలకు బియ్యం సరిగా దక్కలేదు చేయలేకపోతున్నదని విమర్శించారు. పైగా బియ్యం హెచ్చుధరలకు అమ్మి వాడుదాంగంలో అవంతృప్తిని రేచ్చగొడుతున్నదన్నారు.

ఇది లులో పుండగా రూపాయి విలువ తగ్గించిన ప్రభుత్వం మూడు ప్రణాళికల అమలులో విఫలమైన ప్రభుత్వం, పెద్ద పెట్టుబడిలో వ్యాపార ప్రణాళికను లక్ష్యం చేసుకుని మోసకారమని కూడా హెచ్చరించారు.

స్వతంత్ర పార్టీ అధ్యక్షులు అచార్యరంగా ప్రసంగిస్తూ స్వతంత్రపార్టీ ఏ విధంగా నిర్మాణం జరిగిందీ వివరించారు. బంగారం కంట్రోలు, ఆహారధాన్యాల కంట్రోలు మాత్రమేకాక 17 వ రాజ్యాంగ సవరణద్వారా రైతులు ఒక్క ఎకరమైనా స్వంతకమతంగా వుంచుకొనడానికి వీలు లేని స్థితులను కాంగ్రెసు ప్రభుత్వం కలిగించిందన్నారు. వ్యక్తి జీవితాన్ని ప్రభుత్వం గుప్పిటలో వుంచుకొనే అధికారాలు ప్రభుత్వం చేలాయిస్తున్నదని, ఇది ప్రజాస్వామ్యానికి పెద్ద ప్రమాదమని హెచ్చరించారు.

అక్టోబరు ఒకటి రెండు తేదీలలో ఆంధ్రప్రదేశ్ స్వతంత్ర పార్టీ మహాసభలు ఇక్కడ వైభవంగా జరిగాయి. శ్రీయుతులు ఎన్. జి. రంగా,ఎన్. దండేకర్, భాయిలాల్ పటేల్, ఎం. ఆర్. మసానీ, గౌతులచ్చన్న, పి. రాజగోపాల్ నాయుడు, జి. హనుమంతరావు, కోటేశ్వరరావు, నాగప్పగౌడ్, పైదా వెంకటనారాయణ, ఎ. పి. కృష్ణయ్యచౌదరి, కొండయ్యచౌదరి, కె. లోకయ్య ప్రభృతులు చేరికను అలంకరించారు. శ్రీ గౌతులచ్చన్న వాయకులను సభికులకు పరిచయం చేశారు. స్వాతంత్ర్య పోరాటంలో శ్రీకాకుళం— విశాఖపట్నం జిల్లాల ప్రముఖపాత్రను వివరించారు. శ్రీ భాయిలాల్ పటేల్ లక్ష్యోద్దేశాన్ని శ్రీ సుంకర సత్యనారాయణ తెలుగులోకి అనువాదం చేశారు.

సర్వశ్రీ పి. రాజగోపాల్‌నాయుడు ఎం. ఎల్. ఏ. (అధ్యక్షులు) జి. హనుమంతరావు (కార్యదర్శి)మనుపులేటి కోటేశ్వరరావు (రాష్ట్ర యువజనవిభాగం అధ్యక్షులు) శిమ్మా జగన్నాథం, తంగి సత్యనారాయణ, కె. లోకయ్య, ఎన్. వీరాచారి, వి. వి. రమణ, 20 జిల్లాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు ఈ సభలో ఆమోదించిన 32 తీర్మానాలపైన ప్రసంగాలు చేశారు.

అక్టోబరు ఒకటవ తేదీ సాయంకాలం రాష్ట్ర యువజనవిభాగంక్రింద ఎం.ఆర్.మసానీ ప్రారంభోత్సవం చేస్తూ యువకులుగ్రామాలకువెళ్లి స్వతంత్రపార్టీ లక్ష్యాలను ప్రజలకు ప్రచారం చేయాలని కోరారు. వచ్చేఎన్నికలలో ప్రజలు స్వతంత్రపార్టీని గెలిపించుటకు చూడాలని కోరారు. పోరం అధ్యక్షులు శ్రీ పి. కోటేశ్వరరావు, కార్యదర్శి శ్రీ పి. భూపతిరాయుడు వివేదికల చదివారు. శ్రీ మిద్బారావు యువకులకు స్వాగతం చెప్పారు.

శ్రీ ఢిల్లీ అప్పలనాయుడుబనారస్‌లో గాంధి జయంతి సందర్భంలో జరిగిన సభ జరిగింది. అంతకుముందు పెద్ద పూలదండను చేశారు. ట్రాక్టరుమీద గాంధిజీ చిత్రపటాన్ని వుంచారు. 100మంది స్వతంత్ర పార్టీ నాయకులు కార్యకర్తలు, ఈ పూలదండపై పాల్గొన్నారు. జరిగినసభకు శ్రీ రంగా అధ్యక్షత వహించారు. శ్రీ భాయిలాల్ పటేల్ ఒక గంటసేపు ప్రసంగించారు. గాంధిజీ ఆశయాలు, ఆదర్శాలు కాంగ్రెసు రాజ్యంలో ఎలావిఫలమైనదీ వివరించారు. సర్వశ్రీ గౌతులచ్చన్న, కర్మా జగన్నాథం, వీరాచారి, సుంకర సత్యనారాయణ, జి. హనుమంతరావు, పి. రాజగోపాల నాయుడుగార్లు ప్రసంగించారు.

శ్రీ దండేకర్ ప్రసంగిస్తూ భారతదేశం సోషలిజం పనిచేయునని 1933 లోనే గాంధిజీ చెప్పారనీ, అనేక విభిన్న భాషలు

మిగిలిన 8వ కాలంలో)

లేఖలు

వేతన సంఘం పదవీకాలం పొడిగింపు

అయ్యా !

ఉపాధ్యాయ ప్రతినిధుల కృషి వల్లను, అనేక తరగతుల సంఘముల కృషి వల్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము న్యాయస్థానాల్లో శ్రీ యస్. డి. కృష్ణారావు గారి అధ్యక్షతను వేతన సంఘమును నియమించిన సంగతి ప్రజావిదితమే.

ఈ సంఘ నివేదిక ఆరు మాసములలో తన నివేదికను యివ్వ గలదని ప్రకటించిన తరువాత మరి, ఆరు మాసముల నాటికి అనిన. అందుకే అన్ని తరగతుల ఉద్యోగస్థులు, వారి భార్యా బిడ్డలు యింకెప్పుడు వస్తునా అని కొందరు ఆతతోను ఎదురు చూస్తున్నారు. "పెడతానంటే అడ కొడతానంటే భయము" అన్నట్లుగా ఉంది. ఒక ప్రక్క కేంద్ర ప్రభుత్వము నాల్గవ ప్రణాళికలో వేతనములు గాని, కరువు భత్యములుగాని పెంచే ప్రసక్తే లేదంటున్నారు. ఆంధ్ర ప్రభుత్వము వారు అంతకంటికు వెనక్కి లాగుచున్నారు. వేతన సంఘం పదవీకాలం 1967 జూన్ వరకు పొడిగించాన్న విషయము నిరాశ, నిస్పృహలకు తావు తీస్తోంది. 1967 ఫిబ్రవరిలో ఎన్నికలు జరుగనున్నవి. ఏవి ఎలా జరుగునో తెలియదు. ఇప్పటికే ఆంధ్రలో శాంతి లేకున్నది. ఉద్యోగులలో చాల ఆందోళన చెలరేగుచున్నది. గాన 1966 నవంబరు నాటికైనా వేతన సంఘ నివేదికను ప్రభుత్వమునకు సమర్పించవలసినదిగా వేతన సంఘమును ఆ నివేదికను త్వరలో అమలు జరప వలసినదిగాను ఆంధ్ర ప్రభుత్వమును కోరుచున్నాను. దానికై గట్టి కృషి చేయవలసినదిగా గౌరవ శాసన, ఉపాధ్యాయ సభ్యులను, సంఘములను, ప్రజలను కోరుచున్నాను.

(పొదవకోట) ఎన్. బి. ఎస్. రావు

"బంద్"పై పునరాలోచన అవసరం

అయ్యా !

అధిక ధరలకు నిరసనగా అక్టోబర్ నెలలో వారములో ఆంధ్రప్రదేశ్ "బంద్" చేయుటకై "వామపక్ష ప్రజా సంఘాలవారు" పిలుపునిచ్చిన పిలుపును పునర్ పరిశీలించాలి. బంద్‌ల వలన జాతీయోత్పత్తి కుంటు పడుటయే గాక, దిన కూలీ జీవనాధారము గల వేలాది ప్రజలకు బంద్ అయ్యే ప్రమాదమున్నది. బందుల వలన ఆశయము సాధ్యమవుతుందా? కంటే నష్టములే ఎక్కువగా కలవని, ప్రతిపక్షములకున్న యుద్ధాలాగమును "బందు ఉద్యమములకు" వినియోగించుటకంటే రాజకీయ సాధారణ ఎన్నికలలో ప్రజలను కాంగ్రెసువారు వ్యతిరేక పరచుటకు ఉపయోగించిన ఎక్కువ మేలగును.

(గుంటూరు) ఎం. ఎస్. చింతలపాటి

(గత కాలం తరువాయి)

ఆంతాలు, కులాలు, ప్రాంతాలతో వున్న భారత దేశమే నిజమైన సోషలిస్టుదేశమని, విదేశీ సోషలిజం ప్రమాదకరమని కూడా హెచ్చరించారు. గాంధిజీ నిర్యాణానంతరం కాంగ్రెసు ప్రభుత్వం సోషలిజం పేరుతో ప్రజల నిత్య జీవితాలలో జోక్యం కలిగించుకుంటూవున్నదని జాతీయుకరణ, కంట్రోల్సు పేరుతో ప్రజల జీవితాన్నిఅస్తవ్యస్తం చేస్తున్నదని అన్నారు. బంగారం కంట్రోలు, సహకార సేద్యంవంటివి నిజం కావడంవల్లనే దేశంలో కాంగ్రెసు లక్షిస్తున్న సోషలిజం నిజమైనదనే అనా అన్నారు. శ్రీ తంగి సత్యనారాయణ (శాస్త్రధర్మ) అభినందనలతో సభ ముగిసింది.

** ఆదివారం **

మాతన వ్యవహారాలకు : అక్టోబర్ 5 బుధవారము ఉదయం గ .6.58వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిది. 6 గురువారము ఉదయం గం. 7.00 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. సాయంత్రం గం. 5.48 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిదికాదు.

ప్రయాణాలకు: అక్టోబరు 5 బుధవారం- ఉదయం గం. 6.58 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. సాయంత్రం గం. 5.5 వరకు నక్షత్రం సామాన్యం (శుభయోగం మంచిది.) తరువాతమంచిది (అమృతయోగం మంచిది.)6 గురువారము- ఉదయం గం. 7.20 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. సాయంత్రం గం. 5.48 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిదికాదు.

(వర్జ్యయోగం మంచిదికాదు) తరువాత మంచిదికాదు (కాలయోగం మంచిదికాదు.)

(నక్షత్రము, దుర్ముహూర్తమును గమనించవలెను.)

జన్మదినఫలం : అక్టోబరు 5 — ఈ సంవత్సరం శుభాశుభ మిశ్రమంగా ఉంటుంది. కొన్ని వ్యవహారాలు సులువుగా నెరవేరినా మరి కొన్నింటికో శ్రమపొందవలసి వస్తుంది. వృత్తి వ్యాపారాల్లో గౌరవప్రాబల్యాలు బాగా ఉంటాయి. సాహసముతోకూడిన వ్యవహారాలు స్వల్పముగా లాభిస్తాయి. ఎప్పుడూ ఏదో ఒక కారణం వలన మానసికాందోళన కలుగుతుంది. ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలలో అధిక వ్యయం జరుగుతుంది. విద్యార్థులు చాల శ్రమమీద కృతార్థులు కావచ్చును.

5-10-1966 బుధవారం

(శక సం. 1888 ఆశ్వయుజమాసం 13)

మేషం

హోమియోపతి

తెలుగు రాష్ట్రాలలో [illegible] మీద వైద్యం చేయబడుతుంది. ప్రభుత్వం వారి 'B' రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ఉన్న డాక్టర్ గారి. పేద రములంగా సలహా ప్రిస్క్రిప్షన్ కొరకు ఈ దిగువ అడ్రసుకు వ్రాయండి.

ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతి

6, స్ట్రింగర్స్‌వీధి, మద్రాసు—1.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అటవీశాఖ — చిత్తూరు తూర్పు డివిజను

మరుచేలము ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియు టేయడమేమనగా, చిత్తూరుజిల్లా, తూర్పు డివిజను 1966—67 సంవత్సరానికు, చిత్తూరు తూర్పుడివిజను ఫారెస్టులఫీసు ఆవరణములో 10—10—66 వ తేదీన సాయంత్రము 3 గంటలకు, చిత్తూరు తూర్పు ఫారెస్టు ఆఫీసరు వారిచేగాని లేక వారిచే నియమింపబడినవారిచే గాని బహిరంగముగ వేలం చేయబడును.

వేలము చేయదలచినవారు వారికి కావలసిన ఇతర వివరములకు చిత్తూరు జిల్లా తూర్పు ఫారెస్టు ఆఫీసరుగారివిగాని, లేక ఈ డివిజను లోని ఫారెస్టు రేంజి ఆఫీసరుగాని వేలంలో గాని, పోస్టుద్వారాగాని సంప్రదించవచ్చును.

సి. హెచ్. లక్ష్మీపతి,
ఫారెస్టు ఆఫీసరు,
చిత్తూరు తూర్పు డివిజను.

కదిరి మునిసిపాలిటీ

టెండరు నోటీసు

కదిరి మునిసిపాలిటి వారికి అవసరమైన ఈ క్రింది వస్తువులు సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు 20—10—66 తేదీ సాయంత్రము 4—00 గం. లోపుగా చేరు పట్లు పంపవలెనని కోరడమైనది. టెండరు ఫారములు ఇతర షరతులు కావలసిన వారు పెట్టు ఒకటికి రూ 1/— మునిసిపల్ ఖజానాలో చెల్లించి పొందవచ్చును.

సరఫరా వస్తువులు	డిపాజిట్టు మొత్తం
1. పబ్లిక్ హెల్తు శాఖకు అవసరమయిన వస్తువులు	రు. 50
2. పబ్లిక్ హెల్తు శాఖకు అవసరమయిన కొబ్బరినూనె	50
3. 2 H. P. ఎలక్ట్రిక్ మోటారు (3 Phase) మరియు దానికి సంబంధించిన ఇతర పరికరములు	50

కదిరి, 20—10—66 | సెక్రటరీ, స్పెషల్ ఆఫీసర్ కదిరి మునిసిపాలిటీ

మునిసిపల్ సీడ్సు కార్పొరేషన్ లిమిటెడ్

టెలిఫోన్: నం. 4002
టెలిగ్రామ్సు: (Rajbij)

ఈ దిగువ తెలియపరచిన విత్తనములు తయారుచేయుటకు ఉత్సాహవంతులు, పురోగాములు అయిన తెలుగు రైతులు కావలెను. పేద్యమైనంతవరకు ఒకే స్థలములో ఎక్కువ విత్తనములు పండించగల వారిని తీసుకొనుటకు కార్పొరేషను తమ అనుమతి నిచ్చును.

కావలసిన విస్తీర్ణము :

1. హైబ్రిడ్ మొక్కజొన్న 1000 ఎకరములు
2. హైబ్రిడ్ జొన్న 3000 ఎకరములు
3. హైబ్రిడ్ పబ్బ (గంటె) 1000 ఎకరములు

నియమావళి :

సమతలము, సారవంతము అయిన భూములు యి వుండవలెను. నీటివసతు,నీటిపారుదల బాగుగా యుండవలెను. రైతు విత్తనము పండించుటకు కావలసిన పెట్టుబడి పెట్టుటకు శక్తి కలిగియుండవలయును. నేషనల్ సీడ్సు కార్పొరేషను నియమావళి ప్రకారం పండించవలయును. పండించిన విత్తనములన్నియు నేషనల్ సీడ్సు కార్పొరేషనువారికే యిచ్చుటకు సిద్ధముగానుండవలయును. ధర పత్రము తదితర వివరములకై నేషనల్ సీడ్సు కార్పొరేషను హరి యీ క్రింది చిరునామాకు, తమ స్వంత చిరునామా వ్రాసి, తపాలాబిళ్ళ అంటించిన కవరులో వ్రాయవలయును.

చిరునామా:

అసిస్టెంటు సీడ్ ప్రొడక్షన్ ఆఫీసరు (హైబ్రిడ్ సీడ్సు)
నేషనల్ సీడ్సు కార్పొరేషన్ లిమిటెడ్,
కొళందరెడ్డి రోడ్డు, విజయవాడ—3.

23 మంది మహారాష్ట్ర అసెంబ్లీ ప్రతిపక్ష సభ్యుల రాజీనామా

బొంబాయి, అక్టోబర్ 3: మహారాష్ట్ర—వైదర్భాలు విడివిడి రాష్ట్రాలుగా ఏర్పడి వేర్పాటు ఉద్యమం చేయనున్నందుకు నిరసనగా మహారాష్ట్ర శాసన సభలోని 23 మంది ప్రతిపక్ష సభ్యులు నిన్న సభాపతి శ్రీ భాల్కేకు తమ రాజీనామాలు అందజేశారు.

మహారాష్ట్ర సంయుక్త సమితిలో పాల్గొన్న ఈ శాసన సభ్యులు జిల్లాల, నగరాల, తదితర ప్రాంతాలకు చెందిన వివిధ సమస్యల పరిష్కారం కొరకు నిరసనగా తమ పదవులకు రాజీనామా చేస్తున్నారు. వారిలో 20 మంది శాసన సభ సభ్యులు, ముగ్గురు శాసన మండలి సభ్యులు.

నిన్న సాయంకాలం ఇక్కడ శివాజీ పార్కులో జరిగిన బహిరంగ సభలో సంయుక్త మహా రాష్ట్ర సమితి అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు అయిన శ్రీ ఉద్ధవరావు పాటిల్ ఈ రాజీనామాల వార్తను ప్రకటించారు. పరిపాలన సమస్యపై కృషిని కేంద్రీకరించ వలెందుకుగాను అక్టోబర్ 10 నుంచి 16 వరకు సమితి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన జరపనలదని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రాజీనామాను కోరుతూ బహిరంగ సభలు జరగ గలవని, ఈ కోర్కెలు పురస్కరించుకుని బొంబాయి నగరంలో తప్ప నిగత అన్ని జిల్లాలు, తాలూకాలలోని ప్రభుత్వ కార్యాలయాలవద్ద "సత్యాగ్రహం" జరుగ గలదని ఆయన తెలిపారు.

అక్టోబర్ 16వ తేదీన మహారాష్ట్ర పి. సి. పి. కార్యవర్గ సమావేశం జరుగనున్న రోజున ఉత్తర బొంబాయిలోని పి. పి. సి. కార్యాలయ సమీపంలో పెద్ద ప్రదర్శన జరగ గలదని కూడా ఆయన వెల్లడించారు.

సంయుక్త సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. జోషి ఈ బహిరంగ సభలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం, శాసన సభలోని కాంగ్రెస్ సభ్యులు కూడా రాజీనామా ఇవ్వాలన్నారు. పరిపాలన సమస్యపై రాష్ట్ర శాసన సభ సమగ్రంగా ఆమోదించిన తీర్మానంలో కాంగ్రెస్ పార్టీ భాగ స్వామి కనుక రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యపై రాజీనామా చేయవలసిన బాధ్యత కలదని అన్నారు.

మద్రాస హైకోర్టు

దావా నెంబరు 2406/1966

వాది: ఎస్. బి. సుందరంపిళ్లై కంపెనికిగాను సోల్ ప్రొప్రయిటర్ ఎస్. మజ్బూత్యం.
ప్రతివాది: డి. పి. భాజాబేగ్, పండ్లపర్తకం, కోటకందకూరు, కర్నూలు జిల్లా.

రు. 654లు మరియు ఖర్చులు రాబట్టుకొనుటకై దాఖలైన పై దావా III వ కోర్టులో 24—10—66 ఉ. 11 గం.కు వాయిదా వేయబడియున్నది.

టి. త్యాగిరాజ అయ్యర్ & టి. వెంకటరమణి, వాదులతరపు అడ్వకేట్లు.

కావలెను

కడపజిల్లా, రాజంపేటయందలి రాజంపేట కోఆపరేటివ్ టవున్‌బ్యాంకు లి. నకు సెక్రటరీ కావలెను. అర్హతలు. బి.ఎ.,బి.కామ్.,లేకపోతే ఎమ్.ఎస్.డిగ్రీ మరియు కోఆపరేటివ్ ట్రెయినింగు. కావలసిన సెక్యూరిటీ :: (1) రొకడు రు. 1000 (2) లాకట్టుదేవి రు. 2000 స్థిరాస్తి లేక రు. 2000 ల ఫిక్సిడ్ డిపాజిట్ సర్టిఫికేట్సు: 30ఏండ్ల లోపు. జీతము స్కేలు:రు.140—5—150—7½—210—10—250 మరియు డి.ఎ. సొంత దస్తూరితో,వయస్సు,అర్హతలువగైరా వివరాలతో, క్రింది సంతకము దారునకు 10.10.66 లోగా రు.5 స్టాంపు అర్జీతో దరఖాస్తు చేయవలెను. పి. హుస్సేన్‌ఖాన్, కో—ఆప్ సబ్‌రిజిస్ట్రార్ & ఆఫీషియల్ ఇన్‌ఛార్జి.

ఆదోని మునిసిపాలిటీ, ఆదోని

టెండరు నోటీసు

ఈ క్రింద తెలిపిన కెమికల్స్ సప్లయిచేయుటకు18—10—66 తేదీన సా. 4గంటల వరకు యీ క్రింది సంతకము దారునిదే సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

(1) స్టేబిల్ బ్లీచింగ్‌పౌడరు: 2. మెట్రిక్ టన్నులు లేక 2000 కే. జీలు (2) బ్లీచింగ్ ఆప్ అల్యూమినా: 6. మెట్రిక్ టన్నులు. (3) కాపర్ సల్‌ఫేట్: 500 కే. జీలు.

టెండర్లు ధరపత్రు సొమ్ము క్రింద రు. 200/—మునిసిపల్ ఖజానాలో చెల్లించవలెను. టెండరు నోటీసు దరఖాస్తుపై ఈ క్రింది సంతకముదారునుండి పొందవచ్చును.

ఐ. సుబ్బరాజు,
సెక్రటరీ అండ్ స్పెషల్ఆఫీసరు.

దక్షిణ రైల్వే-గుంతకల్లు డివిజన్

టెండరు నోటీసు నెం. 118

ఈ క్రింద తెలిపిన పనులకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. ఈ టెండర్లు 3—11—66 తేదీ సా 3—00 గంటలవరకు అందుకొనబడి, 3—11—66 తేదీ సా. 3—30 గంటలకు తెరువబడును.

వ. నెం.	పని వివరము	మదింపు విలువ
1	2	3
1.	గుంతకల్లు— ఒక్కొక్కటి 4 యూనిట్లు గల 15 బ్లాకులు క్వార్టర్లు మరియు 3 యూనిట్లు గల ఒక బ్లాకు (63 యూనిట్లు) R.C.C. స్లాబ్ కప్పుతో రాతితో కట్టబడిన సాధారణ టైపు.	టైప—1 2,09,000/—

టెండరు ఫారము ఖరీదు రు. 10 — (తిరుగు జమరాదు) పంతున డివిజనల్ పే మాస్టర్, దక్షిణరైల్వే గుంతకల్లు లేక దక్షిణ రైల్వేపీద యే స్టేషన్ మాస్టర్‌వద్దగాని,చెల్లించి పొందిన రశీదును, టెండరు ఫారముల సప్లయికి పంపే అభ్యర్థనకు జతచేర్చి పంపవలెను. టెండరు ఫారములు తేదీ 1—11—66 సా. 3 గం. వరకు మాత్రమే జారీచేయబడును.

డివిజనల్ సూపరింటెండెంటు (వర్క్సు.)
గుంతకల్లు.

స్వరణ్ సింగ్ హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

లర కేసులు చేసి కృషికి ఇంత పరిష్కారం ఏర్పడితే అభినందనీయమే, కాని ఈ మార్పు హామీన్ని ఉల్లంఘించి పిల్లిన వాతావరణాన్ని సమస్త ప్రతిపక్ష నేతలూ రాజకీయ మేల్కొని ప్రోత్సహించ గలరని లాభ లాభ లక్ష్యాలుగా.

నిరాయుధీకరణ సమస్య

వియత్నాం సమస్య కొనసాగుతున్నదనీ, నిరాయుధీకరణ సమస్య పరిష్కారం కావడానికి అనుకూలమేర్పడిందని శ్రీ సింగ్ పేర్కొన్నారు. అణుశక్తిని శాంతి ప్రయోజనాలకే వినియోగించడ గలమన్న భారత్ నిర్ణయాన్ని ఆయన పునరుద్ఘాటించారు.

అణ్వస్త్రాల వ్యాప్తిని నిరోధించాలని కూడా అతడు దేశాలు నొక్కి చెబుతున్నవన్నారు. ప్రస్తుతం అణ్వస్త్రాలు కలిగి ఉన్న దేశాలు కూడా అణ్వస్త్రాల బలాన్ని పెంచకోరాదని ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ స్వరణ్‌సింగ్ తొలుత తన ప్రసంగంలో ఇంకా ఇలా పేర్కొన్నారు :

"వియత్నాం సమస్య ఒక్క ఏకరాజ్య సమితికే గాక, మొత్తం ప్రపంచానికి క్లిష్ట సమస్యగా రూపొందింది. వియత్నాంలో యుద్ధాన్ని నివారించేందుకు భారత్ అనేక చర్యలు తీసుకున్నది. కాని భారత్ చేసిన ప్రతిపాదనకు ఇంత వరకు ఫలితం దక్కలేదు. కాని ఈ సమస్య పరిష్కారానికి యుద్ధం మార్గం కాదని ప్రతి ఒక్కరూ గుర్తిస్తున్నారు.

చైనా మొండిపైఖరి

వియత్నాం విషయంలో సంబంధం గల వారందరూ, జెనీవా ఒప్పందం ప్రతి పదికూ సమస్యకు పరిష్కారం సాధించాలని అంగీకరిస్తుండగా, చైనా నాయకులు జెనీవా ఒప్పందానికి కాలదోషం పట్టిందని ప్రకటించడం వింతగాను, అనుచితంగానుండన్నది.

"త్రివిధరూపంలో యుద్ధం సాగుతున్నంత వరకు సంప్రతింపులు ప్రారంభించడానికి ఎట్టి చర్యనైనా శ్రేయస్కరమని భావించడం అవాస్తవిక మవుతుంది.

వియత్నాం సమస్యపై ఉథాంట్ పాత్ర

"వియత్నాం సమస్య పరిష్కారానికి సమితి ప్రధాన కార్యదర్శి రూపొందించిన ఎత్తుకొన్ని మేము మొత్తం మీద బలపరుస్తున్నాము. ఆయన కృషిని కూడా అభినందిస్తున్నాము. అయితే సమితిలో కమ్యూనిస్టు చైనాకు, ఉత్తర వియత్నాంకు స్థానం లేనందువల్ల వియత్నాం సమస్య విషయంలో సమితి ఏదైనా పాత్ర నిర్వహించ గలదనడం సందేహాస్పదమే.

ఏమైనప్పటికీ సమితి సభ్య దేశాల వాయుకులు తగు సూచనలు చేయడం ద్వారా సమస్య పరిష్కారానికి తోడ్పడే వాతావరణాన్ని సృష్టించ గలవని ఆశిస్తున్నాను."

భారత, పాక్ సంబంధాలను తిరిగి ప్రస్తావించి శ్రీ సింగ్ ఇలా అన్నారు :

"భారత, పాకిస్తాన్‌లు తమ మధ్యగల విభేదాలను, సమస్యలను పరస్పరం స్నేహపూర్వకమైన, సహకార దృష్టితో సంభాషణలు జరుపుకొనడం ద్వారా పరిష్కరించుకోవాలని తాష్కెంట్ ప్రకటన నొక్కి చెబుతోంది."

చర్చలు జరిపేందుకు భారత్ సుముఖంగా ఉండగా, సంప్రతింపులు జరపాలని పాకిస్తాన్ పట్టుబడుతున్నదని, అందుచేత భారత్ కేవలం చర్చలు మాత్రమే జరుపుతుందా లేక కాశ్మీర్ సమస్యపై సంప్రతింపులు జరుపుతుందా అని ఒక పాక్ విలేఖరి ప్రశ్నించారు.

శ్రీ స్వరణ్‌సింగ్ సమాధానమిస్తూ, తాష్కెంట్ ప్రకటన తన మొదటి అర్థికలలో కాశ్మీర్ సమస్యపై ఉభయ పక్షాల వైఖరిని పేర్కొన్న రెండు దేశాల సంబంధాలను మెరుగు పరుచుకునేందుకు వివిధ అంశాలపై అంగీకారం కుదిరిన విషయాలను రెండు మండే లోపుమ్మిదవ అర్టికల్ వరకు పేర్కొన్నదనిని వివరించారు.

తాష్కెంట్ ఒప్పందాన్ని పురస్కరించుకుని రెండు దేశాలు కాశ్మీర్ సమస్యను పరిష్కరించుకొనక పోయినప్పటికీ, లేదా చర్యలు తీసుకున్నవని, సైనిక దళాల ఉపసంహరణ, దౌత్య సంబంధాల పునరుద్ధరణ, తరతి సంబంధాల పునరుద్ధరణ, ఒక దేశం విమానాలు మరొక దేశం మీదుగా ప్రయాణం చేయడం—మొదలైనవి పైన పేర్కొన్న చర్యలని తెలిపారు.

కాశ్మీర్ సమస్యను తేల్చకుండా మరెట్టి చర్యలు గైకొనడం సాధ్యపడదని చెప్పడం తాష్కెంట్ ఒప్పందాన్ని అగౌరవ పరచినట్టవుతుందన్నారు.

ఉథాంట్ తన పదవిని రెండవ సారి కూడా కొనసాగించేటట్టు ఆయన ఒప్పించడానికి ప్రయత్నించగలరని తాను ఆశిస్తున్నారు. నేటి క్లిష్ట పరిస్థితిలో సమితి బాధ్యతలను ఆయన చేపట్టడం అవసరమని భారత విదేశాంగ మంత్రి వాక్రువారు.

ప్రపంచంలో ఉద్రిక్తతకు చైనాయే కారణం

భారతకు చైనా మండి గల ప్రమాదాన్ని, భారత్ ఆర్థికాభివృద్ధి సమస్యలను ప్రస్తావించి పాకిస్తాన్‌తో తమ దేశానికి గల వివాదం, చైనా దురాక్రమణల కారణంగా, భారత్‌కు రక్షణ భారం మోగింజని దేశ ప్రాదేశిక సమగ్రత పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకున్నామని శ్రీ స్వరణ్ సింగ్ పేర్కొన్నారు.

అదే సమయంలో ఆర్థిక రంగం అభివృద్ధికి కూడా మహా ప్రాధాన్య మివ్వాలనే భారత్ కృత నిశ్చయమై ఉన్నదన్నారు.

మరొక ప్రశ్నకు భారత విదేశాంగ మంత్రి సమాధానమిస్తూ, ఆసియాలో ఉద్రిక్త పరిస్థితి కొనసాగించడమే చైనా విధానమని, శాంతియుత సహ జీవన విధానాన్ని అది నిరాకరిస్తున్నదని చెప్పారు.

చైనా ఈ వైఖరి అనుసరిస్తున్నందు వల్ల ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో ఉద్రిక్త పరిస్థితి ఉత్పన్నమైనదని దురదృష్ట వశాత్తు, చైనా వివాదాలను పరిష్కరించడానికి యుద్ధం, సుఘర్షణలే మార్గమన్న సిద్ధాంతాన్ని విశ్వసిస్తున్నదని, ఈ వైఖరి అనేక మందికి బాధ కలిగిస్తున్నదని ఆయన అన్నారు.

వియత్నాంలో శాంతి పునరుద్ధరణకు అంతర్జాతీయ పర్యవేక్షణ సంఘం ఎట్టి ప్రతిపాదనలు చేయబోదని స్వరణ్‌సింగ్ స్పష్టం చేశారు. జెనీవా ఒప్పందం ప్రకారం ఏర్పాటైన ఈ కమిషన్ విధులకు, వియత్నాం సమస్యకు సంబంధం లేదని ఆయన తెలిపారు. అంతర్జాతీయ పర్యవేక్షణ సంఘానికి భారత్ అధ్యక్షురాలు.

అత్యున్నత స్థాయిలో అవినీతిపై దర్యాప్తు

మాజీమంత్రుల ఆస్తుల విచారణ : జనసంఘం

ఎన్నికల ప్రణాళికలో కార్యక్రమ వివరణ

కటక్, అక్టోబర్ 3 : అవి పెట్టి లక్షల కాలంలోకి వస్తే అత్యున్నత స్థాయిలో ఉన్న అవినీతిని కూడా దర్యాప్తు చేసేందుకు, ఉన్న లాంటి కాలం సంయుక్త వియత్నాం సమితి ప్రధాన ప్రతిపక్షాలకు ఒక ప్రణాళిక నిజం ధనాలని యాచించింది, రాజకీయ స్థాయిలో అవినీతిని అడ్డు వేయడంలోనే ప్రత్యేకంగా సీయంయస్, అఖిలభారత జనసంఘం తమ ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్నవి.

అఖిల భారత జనసంఘం కార్యదర్శి నరేంద్ర దేవ్ ఇక్కడ సంగతిసేంది. కార్యదర్శి చర్యల అనంతరం ఎన్నికల ప్రణాళికలో కొంత భాగాన్నవిడుదలచేయటంజరిగింది.

మాజీ మంత్రులు, యితర ఉన్నతాధికారుల ఆస్తులను గురించి జనసంఘం దర్యాప్తు జరిపించ గలదనీ, భవిష్యత్తులో కూడా మంత్రులు, అధికారులు, అందరూ అలాంటి విచారణకు తల వొగ్గవలసి ఉంటుందనీ ఎన్నికల ప్రణాళికలో పేర్కొనటం జరిగింది.

ఒక వైపున విస్తృతంగా అవినీతి, అవకతవక తాండవం చేస్తున్నదనీ, మరొక చోట ఉద్యోగులు తమ పని పరిస్థితులు, వేతనాల పట్ల అసంతృప్తి ఆందోళన చెందుతున్నారనీ ఎన్నికల ప్రణాళిక వివరించింది. అంతేకాక కొంత పరిస్థితులు, అధికారుల దురహంకారపూరితమైన అదుపు అవినీతిని పెంచుతున్నాయి. అంచువల్ల అగ్రస్థానాలలో సంస్కరణ, కొరతల నిర్మూలన, అదుపు సడలింపు అవసర మవుతున్నదని జనసంఘం అభిప్రాయ పడింది.

కేంద్ర, రాష్ట్ర స్థానిక మండల ఉద్యోగులకు ఒక రకమైన వేతనాలను జనసంఘం ప్రభుత్వం యివ్వ గలదనీ, ప్రభుత్వోద్యోగుల కష్ట నష్టాలను ఎట్టి జాప్యం లేకుండా పరిష్కరించేందుకు బ్రిటిష్ విత్తే కౌన్సిల్ పద్ధతిన అందరికీ ప్రాతినిధ్యం గల సంప్రదింపుల యంత్రాంగం వేసి కొల్పబడుతుందనీ ఎన్నికల ప్రణాళికలో పేర్కొనబడింది.

20 వేల మంది బీహార్ ఉపాధ్యాయుల సామూహిక సెలవు

పాట్నా, అక్టోబర్ 4 : ప్రభుత్వ, ప్రభుత్వేతర సెకండరీ స్కూళ్లలో పని చేసే ఉపాధ్యాయుల జీతాల పెంపుదల కోసం వ్యత్యాసాన్ని తొలగించవలసిందిగా కోరుతూ, రాష్ట్రంలోని ప్రభుత్వేతర స్కూళ్లకు చెందిన సుమారు 20 వేల మంది అధ్యాపకులు సామూహికంగా సెలవు పెట్టారని, బీహార్ సెకండరీ స్కూళ్ల ఉపాధ్యాయుల సంఘం, ప్రతినిధి ఒకరు నిన్న లుక్కడ చెప్పారు.

సెప్టెంబర్ 13వ తేదీ నుంచి రాష్ట్ర శాసన సభ ముందు ఉపాధ్యాయులు సాగిస్తున్న భైటాయింపు సత్యాగ్రహం కొనసాగుతుందని ఆయన అన్నారు.

అక్టోబర్ 8, 9 తేదీలలో హజారీబాగ్ జిల్లాకు చెందిన ఇన్షిబజార్‌లో జరుగనున్న సెకండరీ ఉపాధ్యాయుల సమావేశంలో భవిష్యత్తు కార్యక్రమం నిర్ణయ మవుతుందని ఆయన వివరించారు.

అక్టోబరు 13 న రాష్ట్ర ఉద్యోగులచే నిరసన దినం

హైదరాబాద్, అక్టోబరు 4: రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు, కార్మికులు తమ జీవనానికి పని పరిస్థితులకు సంబంధించిన ప్రధాన సమస్యలన్నిటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా అక్టోబరు 13 వ తేదీన 'నిరసన దినం' జరపనున్నారు.

కార్మిక సంఘాలు, బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య, ఎన్. జి. ఒ. టు ఉపాధ్యాయులతో సహా మొత్తం 16 సంస్థలు ఈ నిరసన దినం నిర్వహిస్తున్నాయి. ఉద్యోగులు, కార్మికుల అభిప్రాయాలను వెల్లడించడానికి అక్టోబరు 12 న ప్రదర్శన ఏర్పాటైంది.

ఉద్యోగులు కార్మికుల సంఘాలు గతనెలలో సమాచేశమై ఉంటోన్న నిర్వహణకు, నిర్దేశానికి అదుపునకు ఒక సమన్వయ సంఘాన్ని నియమించటం జరిగింది.

లెసోథో అవతరణ

(1 వ పేజీ తరువాయి)

స్థానీయులో జరిగిన స్వాతంత్ర్యోత్సవాలు తిలకించిన 43 దేశాల ప్రతినిధులలో వున్నారు.

మేము నిర్వాహకులు చేసిన ప్రత్యేక ఉత్సవంలో రాజమాతా మారెనా, లెసోథోరాజు మొహాలిబాలు రాజ్యాంగవర్గాలను సమర్పిస్తారు.

దేశానికి స్వాతంత్ర్యం లభించినతోడనే రాజరికం, ప్రధానమంత్రికి విడివిడి తలయెత్తాయి.

రాజు మొహాలిబా ప్రభుత్వాధికారంలో పాలు పంచుకొనాలని కోరుతున్నారు. ప్రధాని లెబువాతోనేడాన్ ఇందుకు విరోధిస్తున్నారు.

ఎరుపు, తెలుపు, నీలం, ఆకుపచ్చని రంగులుగల లెసోథో జాతీయపతాకం రెపరెపలాడుతున్న దృశ్యాన్ని, స్వాతంత్ర్యోత్సవాలకు హాజరైన సుమారు 20 వేలమంది జనులూ ఆనందాతిరేకంతో తిలకించారు.

నాలుగురోజుల క్రితమే ఆఫ్రికాలోని మరొకవైపు దేశం బెచువానాలాండ్‌కు బ్రిటన్ స్వాతంత్ర్యమిచ్చింది.

ఆఫ్రికాఖండంలో విస్తృతమైన బ్రిటిషు సామ్రాజ్యం చాపు అంతరించి పోయినట్లే చెప్పవచ్చు. ఈ ఖండంలో బ్రిటన్‌కు మిగిలి వున్నవి రెండే రెండు వలసలు 1. బాబరాండ్. ఇది బ్రిటిషు రక్షిత ప్రాంతంగావున్నది. 2. రొడీషియా. ఇది ఇయాన్‌స్మిత్‌వారు కల్పిత ఏకపక్షంగా స్వాతంత్ర్యం ప్రకటించుకున్నది.

రాష్ట్రపతి సందేశం

న్యూఢిల్లీ, అక్టోబరు 4: లెసోథో స్వతంత్ర దేశంగా అవతరించిన సందర్భంలో భారత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ భారత దేశం తరపున శుభాకాంక్షలు తెలుపుతూ సందేశంపంపారు.

"లెసోథో దేశం అభివృద్ధి చెంది ప్రజలకు సుఖ, శాంతులుకలుగజేయగలదనిఆశిస్తున్నాను. భారత్, లెసోథోల మధ్య స్నేహసంబంధాలు నెలకొల్పుకొనాలని ఎదురు చూస్తున్నాము" అని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి కూడా శుభాకాంక్షలు తెలుపుతూ సందేశం పంపారు.

ఎక్కువ పాలు

అత్యంత పోషకవంతమైన [illegible] ఆవు పాలు [illegible] శక్తి [illegible] ఆరోగ్యవంతమైనవి. [illegible] ప్రోటీనులు, మినరల్స్ [illegible] పుష్టికరమైనవి.

[illegible] మా యజమానులూ అన్నదమ్ములు. [illegible] పాలు [illegible] మీ యజమానులకు [illegible] సమర్పిస్తాము. మీ యజమానులను అడగండి. [illegible]

సత్యదేవ పాలు అమ్మకం కొనుగోలు

OK విటమిన్‌లతో చేర్పబడ్డ పశుగ్రాసం

ఉత్పత్తిదారులు

ది ఈస్ట్ ఏషియాటిక్ కం (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ మద్రాసు

మీ సమీపంలోగల డీలర్‌నుగాని లేదా మీ మార్కెట్‌లోగాని కలుసుకోండి

మీకు కావలసిన పశుగ్రాసం తీసుకోండి



రూపాయి విలువ హెచ్చించడం ఎలాగ

అధిక ఉత్పత్తి ద్వారా ఐశ్వర్యము కలుగుతుంది

పొలములలోను, కార్ఖానాలలోను జనులు అధిక ఉత్పత్తిచేయుటకు
ప్రభుత్వము వీలుకలుగచేయాలి
ఆర్థిక వ్యవహారములలో తక్కువ నిర్బంధములుండాలి
ప్రభుత్వపు ఖర్చులలో ఎక్కువ నిర్బంధములుండాలి
పరిశ్రమ మరియు వ్యాపారము పోటీగల మార్కెట్లలో నెగ్గడము నేర్చుకోవాలి
పనివారు కూడ వారి కాలమును హెచ్చు ఉత్పత్తి చేయుటకు వినియోగించాలి
వేగిర విధముగా ఎలా
అధిక ఉత్పత్తి చేయగలము
ఉన్నవాటిని జాగ్రత్తగా మార్చుటచేసి వాడుకోవాలి
కొత్త సరుకులను తయారుచేయాలి మరియు
పాత వాటిని కొత్త రకముగా చేసుకోవాలి
ఖర్చులను తగ్గించాలి
గుమతులను హెచ్చు చేయాలి మరియు
సర్వీసులను వృద్ధిచేయాలి
ఒక జాతియొక్క సంపద దాని పెరుగుతున్న ఉత్పత్తి వ్యవహారము మీద
ఆధారపడి ఉంటుంది,అలాగే రూపాయి విలువ కూడ

ప్రచురించిన వారు : నేషనల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ & ఇండస్ట్రీ

ఆటోమేటిక్ కెమికల్ వర్క్సు కంపెనీ లిమిటెడ్, బరోడా వారి సౌజన్యముతో



జమ్మీవారి లివర్‌కుర్యార్
పిల్లల లివర్, స్లీప్లీన్ వ్యాధులకు

సలహాలు యిచ్చుటకు నెలవారి మహాములు

స్థలము	తేది	& వేళలు	అడ్రసు
నెల్లూరు	6	ఉ. 9 నుండి 12	అంబాసిడర్ హోటల్, లంకెరోడు.
చీరాల	13	—డిటో—	అయిహాల్‌లక్ష్మి, కైట్‌స్ట్రీట్ స్కూల్.
గుంటూరు	14	—డిటో—	వి మెడికల్ స్టోర్సు, కొత్తపేట.
తెనాలి	15	—డిటో—	కన్యాపరమేశ్వరి సత్రం.
రాజమండ్రి	16	ఉ. 9 నుండి 12 మ. 2 నుండి 4—30	మా. శ్యాంలాల్ & బ్రదర్స్, ఫ్యాన్‌సీస్.
విజయవాడ	17	ఉ. 9 నుండి 12 మ. 2 నుండి 4—30	హాయిలో కోర్టు, అప్పలరాజు సెంటర్, గాంధీనగర్.

జమ్మి వెంకటరమణయ్య & సన్సు
వివేక్ నగర్, ముషీరాబాద్ పి. ఓ.
చిక్కడపల్లి, హైదరాబాద్-20 (ఎ. పి.) ఫోన్ : 34061

జమ్మీవారి "మిల్క్ ఆఫ్ మెగ్నీషియా"
అమ్మ విరోధములకు, సుఖ విరేచనములకునున్ను,
"ఫ్రూట్కో" కారింత దగ్గుమందు
"న్యూట్రిబోన్" ఆకలిపెరుగుటకు వాడండి.

పిల్లలు సుఆలిన్ నే కోరుతారు

సుఆలిన్ నెమ్మదిగా మీ నోటిలో కరుగుచుండగనే దాని ఆవిరులు మీ గుండె పడిశము, గొంతునొప్పి, దగ్గు, ఊపిరి బాధలను అప్పటికప్పుడే తొలగించును.

Sualin
కిలకిండవలె రుచిగలిగిన
ప్రఖ్యాతమైన దగ్గు మందు
ఢిల్లీ • కాన్పూరు • పాట్నా

జెన్‌సోలిన్ ప్లాస్టిక్ గోడల రంగులు
నూనె కపిలిన డిస్టెంపర్‌ల ఖరీదుకే లభ్యం కాగలవు కాని, ఎక్కువసార్లు కడగడానికి వనరైనవేగాక ఎక్కువ అందంగా ఎక్కువకాలం మనగలవు

ఇంత చౌకయేమంటే, జెన్‌సోలిన్ గోడల రంగులతో ఎక్కువ అందమిచ్చి, ఎక్కువ మన్నిక కలిగి, ఎక్కువసార్లు రుద్ది కడగడానికి అవకాశం కల్పించే ప్లాస్టిక్ పదార్థాలు చేర్చబడి వున్నవి! అంతేకాదు, తేలికగా పూత పూయవచ్చు, వెంటనే ఆరిపోతుంది. కుంచె గుర్తులు స్వల్పమాత్రం కనుపించనే కనుపించవు. జెన్‌సోలిన్ ప్లాస్టిక్ గోడల రంగులలో అందమైన 15 రకాలు ఇప్పుడు మీకు సమీపంలో వున్న రంగుల దుకాణంలో లభ్యం కాగలవు. సామాన్యులు సంతోషం వాడడానికి వీలుగా వుంచేటంత తక్కువ ధర. నాణ్యతలోనేమి, ధరలోనేమి, మీకే దిగ్భ్రాంతి గొలుపగల ఈ రంగులతో నేడే మీ గోడలను అలంకరించుకోండి.

అంతకుముందెన్నడూ ఇంత తక్కువ ధరకు ఇంత ఎక్కువ అందమిచ్చి నిజమైన ప్లాస్టిక్ రంగులు పచ్చి వుండలేదు.

తయారీదారులు :
జెన్‌సన్ & నికల్‌సన్
అత్యధికంగా అమ్ముడుపోతున్న రోలియాలక్ తయారీదారులు
జెన్‌సన్ & నికల్‌సన్ (ఇండియా) లిమిటెడ్,
7, ఆర్మీనియన్ స్ట్రీట్, మద్రాసు-1.

గాంధిజి 97 వ జయంతి సందర్భంలో న్యూఢిల్లీలోని రాజఘాట్‌వద్ద ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి మహాత్ముని సమాధిపై పుష్పగుచ్ఛం సమర్పిస్తున్న దృశ్యం.

మానవాళి పురోగతికి బాపూజీ ప్రబోధలు

యుద్ధ నివారణకు గాంధీయ పథమే శరణ్యమని రాష్ట్రపతి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, అక్టోబరు 3 :

యుద్ధాన్ని నిర్మూలించి, మానవాళి అంతా శాంతి సంపదలతో వర్ధిల్లగలందులకు, గాంధీజీ బోధించిన సత్యాహింసల పథాన్ని అనుసరించుటలేనిందని, రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ప్రపంచానికి, ముఖ్యంగా భారత జాతికి, నిన్న విజ్ఞప్తి చేశారు

బాపూజీ 97వ జయంతి సందర్భంగా లాహోరులో ప్రసంగిస్తూ, బాపూజీ జీవితం మానవాళి పురోగతిలో ఈనాడు పోషించి, భవిష్యత్తు పట్ల ఉత్సాహం కలిగిస్తుందని రాష్ట్రపతి ఉద్ఘాటించారు.

ప్రపంచంలో యుద్ధతరం తమ తమ విశ్వాసాలను పోగొట్టుకుని, విపరీతమైన అభిప్రాయాలను లోనౌతున్న ఈ రోజులలో, యిటీవలి కాలంలో బాపూజీ అందరికన్నా గొప్ప విప్లవకారుడని గుర్తుంచుకొనుట వారి శ్రేయస్సుకు ఉత్తమ మార్గమని అయన చెప్పారు.

కాశీర్ సమస్యలో పాకిస్తాన్ దాడుల్లో పాకిస్తాన్ హింసా చర్యలు, బాపూజీ ప్రారంభించిన మహత్తర సాంఘిక విప్లవానికి అవరోధం మాత్రమే కలిగిస్తాయని రాష్ట్రపతి పేర్కొనగలరు.

మానవ జాతిని సంక్షుభితం చేస్తున్న జాడ్యాల నివారణకు, బాపూజీ ప్రధాన ఆశయా లను అవగాహన చేసుకొనుట అత్యవసర మని డాక్టర్ రాధాకృష్ణన్ చెప్పారు. మన నాగరికత యింకా ఉన్నతులకు చేరుకొనలేదని, జనసామాన్యపు ఆర్థిక, సాంఘిక మార్పులకు ఖచ్చితమైన పద్ధతి అహింసా పద్ధతులకు పాటుపడుతుందని ఈ నాడు మనం గ్రహించాలని అయన అన్నారు.

తీవ్రమైన వివాదాలు సంభవించి, భయంకరమైన పరిణామాలు తీయడానికి సిద్ధపడతాయని, అలాంటప్పుడు ఒకుంఠిత పద్ధతి పాటించితే మేలు పొందుతుందని బాపూజీ చెప్పారని, రాష్ట్రపతి పేర్కొన్నారు.

అంతర్జాతీయ వివాదాలు పెద్ద అల్లర్లకు ప్రళయం సంభవించే ప్రమాదం గోచరిస్తున్న ప్రస్తుత తరుణంలో ఈ సలహా ప్రాముఖ్యాన్ని వివరిస్తూ, ప్రజలు తమ ప్రయోజనాన్ని విస్మరించే విధంగా అన్ని ప్రభుత్వాలూ కృషి సల్పాలని అయన అన్నారు.

1964 లో ఒరిస్సా విద్యార్థుల అల్లర్లకు బాధ్యత ప్రతిపక్షాలదే

విచారణ సంఘం తీర్పు : పోలీసుల కాల్పులపై సమర్థన : ప్రభుత్వ యంత్రాంగంపై విమర్శ

భువనేశ్వర్, అక్టోబర్ 3 : ఒరిస్సాలో 1964 సంవత్సరంలో జరిగిన విద్యార్థి అల్లరులకు బాధ్యత ప్రతిపక్షాలదేనని హైకోర్టు న్యాయమూర్తి శ్రీ బర్మన్‌తో ఏర్పాటుచేయబడిన ఏకసభ్య విచారణ సంఘం తీర్పు ఇచ్చింది.

ఏకసభ్య విచారణ సంఘం సెప్టెంబరు 29న ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో ప్రతిపక్ష నాయకులు తమ ప్రసంగాలద్వారాను, పత్రికా ప్రకటనలతోను విద్యార్థులల్లరులను సమర్థించి,వారినిరెచ్చగొట్టారనిపేర్కొన్నారు. విచారణ సంఘం నివేదికను నేడు విడుదల చేశారు.

విద్యార్థుల అల్లరుల పరిస్థితి ఎదుర్కొనటంలో పోలీసులు జరిపిన కాల్పులు సమర్థనీయమేనని ఈ నివేదికలో పేర్కొన్నారు.

1964లో ఒక విద్యార్థికి, రేడియో దుకాణదారునికి కటక్‌లో జరిగిన సంఘర్షణ ఫలితంగా ప్రారంభమైన విద్యార్థుల అల్లర్లు రాష్ట్రమంతా వ్యాపించాయి. పలు ప్రదేశాలలో పోలీసులు జరిపిన కాల్పులు ఫలితంగా ముగ్గురు విద్యార్థులతోసహా నాలుగురు మరణించారు.

విద్యార్థుల అల్లరులను ఎదుర్కొనటంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలమైందని, దీనితో తమల్లరులనిరాఘాటంగా సాగితాయనే నమ్మకం విద్యార్థులకు ప్రభుత్వ యంత్రాంగం కలిగించిందనీ సంఘం విమర్శించింది.

విద్యార్థుల అల్లరుల సమయంలో పత్రికలు వహించిన పాత్ర గురించి ఈ సంఘం పేర్కొంటూ, పత్రికలు ప్రచురించినదానిలో గాని, సంపాదకీయాలలోగాని విమర్శించదగిన అంశంలేదని అన్నారు.

విద్యార్థులను శాంతపరచడానికి ఉపాధ్యాయులుచేసిన ప్రయత్నాల గురించి ఈ సంఘం వివరిస్తూ ఎక్కడో కొంతమంది కళాశాల ప్రధానాధ్యాపకులు ప్రొఫెసర్లదుమిసమాయిస్తే అధ్యాపకులు చెప్పుకోలేని కృషి ఏకీ చేయలేదనీ, అసలు విద్యార్థులుబుద్ధిమంతులు గౌరవం పొందడానికి, వారిని అదుపులో పెట్టడానికి తగిన ప్రభుత్వ చర్యలుంటి అధ్యాపకులు లేనేలేదని ఈ సంఘం పేర్కొన్నది.

విద్యార్థుల అల్లరుల సమస్య పరిష్కారం చేయుటకు కొంతమంది సాంఘికశాస్త్రవేత్తలు చేసిన కృషిని ఈ సంఘం ప్రశంసిస్తూ ముఖ్యమంత్రికి, విద్యార్థులకు ఒప్పుదల కుదిరేలా నిజ నీతి కారణం అని అన్నది.

విద్యార్థుల అల్లరుల సత్యాన్వేషణ ప్రారంభంకాకముందే జరిగినట్టు విద్యార్థి నాయకులు చెబుతున్నప్పటికి విద్యార్థులు, విద్యార్థేతరులు ప్రవర్తించిన పద్ధతి ఇందుకు పూర్తిగా భిన్నంగా ఉన్నదని విచారణ సంఘం పేర్కొన్నది. విద్యార్థులు, ఈ అల్లరులలో పాల్గొన్న ఇతరులు ప్రభుత్వ యంత్రాంగాన్ని స్తంభింపచేయాలని పూర్తిగా ప్రయత్నించారనటంలో సందేహం లేదనికూడా విచారణ సంఘం పేర్కొన్నది.

విద్యార్థుల అందోళన సమయాన్ని సమాజ వ్యతిరేక శక్తులు ఆసరాగా తీసుకుని విద్రోహ చర్యలకు దిగినట్లు తమ సాక్ష్యంలో విద్యార్థి నాయకులు పేర్కొన్నారని నివేదికలో అన్నారు.

క్రీనగర్, అక్టోబరు 3 : జమ్మూకశ్మీర్ అసెంబ్లీ వాయుకన్వాయ్ తమపర్యటన్ని "నేషనల్ కాన్ఫరెన్స్‌వర్గాల"గా శాసనసభలో సర్దిచెప్పవలసిందిగా కోరుతూ, జమ్ము, కాశ్మీరు శాసన సభాపతికి నేడు శాసనసభ మొదటిరోజున 14 మంది సభ్యులు వరకూర్చు పెట్టుకొన్నారు.

జమ్ము, కాశ్మీరు శాసనసభలో మొత్తం 75 మంది సభ్యులు వున్నారు.

అనంతపురంజిల్లాలో బాగా వర్షాలు

పంటలు ఎక్కువగా పండగలవని జిల్లాకలెక్టర్ ప్రకటన

అనంతపూర్, అక్టోబర్ 3 : రాష్ట్రంలో గత సంవత్సరం కాటకం ఎక్కువగా నమోదయిన అనంతపురంజిల్లాలో ఇప్పుడు బాగా వర్షాలు పడితాయని, దాదాపుగా అన్ని చెరువులు నిండాయనీ జిల్లా కలెక్టరు వి.నారాయన్ నేడు పత్రికావిలేఖరులకుతెలియజేశారు. ఈనెల అంతరం మెట్టసంటలు బాగాపండగలవని భావిస్తున్నారు. వేరుశనగకూడా బాగా పండుతుందని భావిస్తున్నట్లు ఆయన అన్నారు.

కప్పు కూలి ఇద్దరు బాలికల మరణం

కాకినాడ, అక్టోబర్ 3 : నిన్నటి రోజున అరయంచెలో భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో కొబ్బరిచెట్టు ఒకఇంటిమీద విరుచుకుపడగా, కప్పుకూలి అందులోఉన్న ఇద్దరు 12 సంవత్సరాల బాలికలు మరణించారు.

అంతకుపూర్వం ఇద్దరు బాలికలు పెరట్లో ఏదో పని చేసుకుంటున్నారట. వర్షం రావటం చూసి ఇంట్లోకి వచ్చారు. అప్పుడు ఈ దుర్ఘటన జరిగింది.

మనిలా, అక్టోబర్ 3 : వియత్నాం పసిఫిక్‌పై అక్టోబరు 18వ తేదీన జరుగనున్నదని మనిలా సమాచారం. ఈ సదస్సుకి వాలుదా పడినట్టు ఫిలిప్పీన్స్ అధ్యక్షులు మార్కోస్ నేడు ప్రకటించారు.

నేడే మ్యాట్నీతో బ్రహ్మాండమైన ప్రారంభం !
* నాజ్ లిటిల్ బిగ్ (A. C) గుంటూరు



సహేలీ

త్వరలో : విజయవాడ - నెల్లూరు

సపాట్
లోషన్
తామర, గజ్జి, చిడుములకు నమ్మకమైన మరియు పేరుగాంచిన మందు
SAPAT & CO., BOMBAY 2.

తెల్లటి డెట్
శుభ్రముగా వుతుకుచూ తెల్లగా చేయును

తెల్లటి డెట్ మాత్రమే మీ తెల్లటి బట్టలను ఎంతో మెరిసే తెల్లగాను, మీ రంగు బట్టలను ఎంతో శుభ్రముగాను వుతుకును.

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్-బొంబాయి.
Shipli SOM. 11 Tel

"మా వంటచెరకు ఖర్చుతగ్గింది
మీకు తెలుసా!
లికోకి కృతజ్ఞతలు"

లికో-స్వల్పమైన ధర, ఉపయోగించటం తేలిక, పొగలేని
గృహసంబంధమైన వంటచెరకు, ఏ రకమైన వంట పాత్రకైనా తగినట్టిది.

లికో
కొలాన్ని మరియు ధనాన్ని పొదుపు చేస్తుంది.



చిన్న లికో ముక్కలను చిమ్ముకోండి | ఆ ముక్కలను మీ కుంపటిపైన పల్చని పొరలా అమర్చుకోండి | ఈ లికో పొరను అంటించండి | ఆ పొర అంటుకొని మండటం ప్రారంభం కాగానే ప్రమాణంగా లికోను నేర్చండి

LECO
నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ లిమిటెడ్, నైవేలి-1.

EDS MLC 713 TE

Printed and Published for Nagesvara Rao Estates Private Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3 Editor : S Sambhu Prasad, Phone : Vijayawada 5667, 5226.